# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



16వ పేజీలో...




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 09, జూలై 2025 | 16 పేజీలు


# అస్తవ్యస్తం



## నిధుల లేమితో గ్రామ పంచాయతీలు కుదేలు

సొంత నిధులతో పనులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శులు..

బిల్లులు రాక ఆర్థికంగా సతమతం..

అప్పుల బాధతో అయోమయం

తలకు మించిన ఆర్థిక భారం..

మూడు నెలలగా జీతాలు లేని గ్రామ పంచాయతీ సిబ్బంది





2వ పేజీలో...

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నూతన మండలంగా ఏర్పడిన చిన్న మండలం ఇందులో మొత్తంగా 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి. చిన్న గ్రామ పంచాయతీలు మొదలుకొని పెద్ద గ్రామ పంచాయతీల వరకు అన్ని గ్రామ పంచాయతీలలో నిధుల కొరత వేధిస్తోంది. ఈ విధంగా నిధుల లేమీ తో అన్ని గ్రామపంచాయతీలు కుదేల్ అవుతున్నాయి. అభివృద్ధి సంగతి ఇక చెప్పనక్కర్లేదు ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టు అభివృద్ధి అంతా కుంటుపడింది.

## నేడు జాతీయ సార్వత్రిక

# సమ్మె

విజయవంతం చేయాలని కార్మిక సంఘాల పిలుపు

నేడు సింగరేణిలో సైతం సమ్మె





గోదావరిఖని, ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపి అనుస రిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జాతీయ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇచ్చింది. దేశంలోని సంఘ టిత, అసంఘటిత రంగంలోని సుమారు 152 ప్రభుత్వ రంగ సంస్థల లో పనిచేస్తున్న సుమారు 90 కోట్ల మంది ఉద్యోగులు సమ్మెకు బాటపట్ట నున్నాయి. ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణి, పోస్టల్, రైల్వేలు, విద్యుత్, ఎల్ఐసి తదితర రంగాలకు చెందిన ఉద్యో గులు సమ్మెలో పాల్గొననున్నాయి. ఒకరోజు సమ్మెలో పలు రంగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటున్న క్రమం లో పలు సేవలు నిలవనున్నాయి. సింగరేణిలో సమ్మెను విజయ వంతం చేయాలని ఇప్పటికే ఏఐటి యుసి, ఐఎన్‌టియుసి, సీఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్‌టియు తదితర సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగింది. భూపాలపల్లి ఏరి యాలోని సింగరేణిలో సమ్మెను విజయ వంతం చేయటం కోసం గేట్ మీటింగ్‌లు నిర్వహించటం జరిగింది.

2వ పేజీలో..

## నిధుల లేమితో గ్రామ పంచాయతీలు కుదేలు....

*సొంత నిధులతో పనులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శులు..*

*బిల్లులు రాక ఆర్థికంగా సతమతం..*

*అప్పుల బాధతో అయోమయం తలకు మించిన ఆర్థిక భారం..*

*మూడు నెలల గా జీతాలు లేని గ్రామ పంచాయతీ సిబ్బంది...*

**బీర్ పూర్ ప్రభాతవార్త.**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నూతన మండలంగా ఏర్పడిన చిన్న మండలం ఇందులో మొత్తంగా 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి. చిన్న గ్రామ పంచాయతీలు మొదలుకొని పెద్ద గ్రామ పంచాయతీల వరకు అన్ని గ్రామ పంచాయతీలలో నిధుల కొరత వేధిస్తోంది. ఈ విధంగా నిధుల లేమీ తో అన్ని గ్రామపంచాయతీలు కుదేల్ అవుతున్నాయి. అభివృద్ధి సంగతి ఇక చెప్పనక్కర్లేదు ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టు అభివృద్ధి అంతా కుంటుపడింది.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదల కానీ నిధులు :

గత రెండు సంవత్సరాలుగా రెండు సంవత్సరాల కాలంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు, 18 నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన గ్రాంట్లు గ్రామపంచాయతీలకు చేరకపోవడంతో నేడు పంచాయతీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ప్రభుత్వం అభివృద్ధి పనుల పేరుతో మాజీ సర్పంచులను ఒత్తిడి లకు గురిచేసి పూర్తిచేసిన పనులకు లక్షల్లో బిల్లులు చెల్లించకపోవడంతో తాజా మాజీ సర్పంచుల పరిస్థితి దుర్భరంగా మారింది. సర్పంచుల పదవీకాలం ముగిసి ఇప్పటికీ 18 నెలల కాలం గడుస్తున్నా బిల్లులు ఎప్పుడు వస్తాయో ఉందని ఎదురుచూస్తూ కాలం గడుపుతున్నారు. ఇకపోతే ప్రత్యేక అధికారుల పాలన మొదలై 18 నెలలు గడుస్తున్నా నిధుల లేమితో గ్రామపంచాయతీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

### ప్రత్యేక అధికారుల పాలన లో కార్యదర్శుల కన్నీటి కష్టాలు

సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామపంచాయతీలు రావడంతో గ్రామపంచాయతీలో అంతా తామై కార్యదర్శులు రేయ్ పగలు కష్టపడుతూ గ్రామపంచాయతీల బాగోగులు చూసుకుంటున్నారు. విధి నిర్వహణలో పై స్థాయి అధికారులు రోజురోజుకు బాధ్యతలు పెంచుతూ విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పుడు తూచా తప్పకుండా తమ బాధ్యతలు నిర్వర్తించడంతోపాటు సర్పంచ్ నిర్వర్తించాల్సిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. కానీ గ్రామపంచాయతీలలో నిధుల కొరతనే కార్యదర్శులకు పెద్ద ఇబ్బందిగా మారింది. నిధులు గ్రామపంచాయతీలలో లేకపోవడంతో ఇకపోతే ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో పారిశుద్ధ్య పనులకు డబ్బులు లేక కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని సంవత్సరాలుగా పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాల్లో రోజువారి పనులను రోజువారి పన్నుల ద్వారా జమ చేసిన నిధులతో అతి కష్టం మీద నెట్టుకు వస్తున్నారు. ఇంటి పన్నుల ద్వారా వసూలు చేసినటువంటి డబ్బులు బ్యాంకు అకౌంట్లో జమ చేసి వాటిని తిరిగి గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగించడానికి చెక్కులు కొడుతున్నప్పటికీ వాటిని వినియోగించుకునే అవకాశం కూడా కార్యదర్శులకు ఉండటం లేదు. ఒకవైపు గ్రామపంచాయతీలో వసూలు చేసిన పన్నులు వినియోగించుకోలేక అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి లేదా తమకు వచ్చిన జీతంలోని సొంత డబ్బును గ్రామ పంచాయతీల నిధులకు కేటాయించాల్సిన వింత పరిస్థితి కార్యదర్శులకు ఎదురవుతుంది. తమ బాధను ఎవరికి చెప్పుకోలో తెలియక ఉద్యోగాన్ని కాపాడుకోవడం కోసం తమకు వచ్చే జీతం అంత గ్రామ పంచాయతీలకు కేటాయిస్తూ ఉండి తమ కుటుంబాన్ని సాగదానికి అప్పులు చేస్తున్నరు.

### సొంత నిధులతో పనులు చేస్తున్న కార్యదర్శులు..

గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉండటంతో గ్రామ పారిశుద్ధ్య పనులు నిర్వహణకు నిధులను కార్యదర్శులు అప్పులు చేసైనా తమ సొంత జేబుల నుండి కేటాయించాల్సి వస్తోంది. తప్పనిసరి విధి నిర్వహణలో పై స్థాయి అధికారుల ఒత్తిడితో విధుల నిర్వహణ సక్రమంగా నిర్వహించడానికి కార్యదర్శులకు అప్పులు చేయక తప్పని పరిస్థితి ఉంది. అప్పులు చేసి గ్రామపంచాయతీలలో పనులకు నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ పెట్టిన డబ్బులు వచ్చేది ఎప్పుడో అని తమ అప్పు ముట్టేది ఎప్పుడు అని గ్రామపంచాయతీలలో లక్షల రూపాయల పెండింగ్ బిల్లులు మంజూరులో జాప్యం అవటం వల్ల పల్లెల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

### కార్యదర్శులపై పని ఒత్తిడి మరోవైపు అప్పుల భారం..

గ్రామపంచాయతీలలో ఇటీవల కాలంలో కార్యదర్శులు ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సర్వేలో భాగస్వామ్యం చేయడం, కార్యదర్శులు అన్ని సర్వేలో పాల్గొనడం నిర్వహించడం మరోవైపు కార్యదర్శి విధులు నిర్వహించడం ఇంకోవైపు సర్పంచ్ బాధ్యతలు కూడా నిర్వహించడం లాంటి బాధ్యతలతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో కార్యదర్శులు పనిభారం ఒత్తిడితో తీవ్ర అనారోగ్యానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. పని ఒత్తిడి ఎంత ఉన్న భయపడకుండా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ మరోవైపు అప్పుల భారం తట్టుకోలేని పరిస్థితితో ఏం చేయాలో తోచక కార్యదర్శుల పరిస్థితి ముందు చూస్తే నుయ్యి వెనుక చూస్తే గొయ్యి అన్న చందాగా మారింది. ఉద్యోగాన్ని కాపాడుకోవాలంటే ఎలాగైనా గ్రామపంచాయతీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాల్సిన పరిస్థితి గ్రామాలలోని కార్యదర్శులది.

### చిన్న పంచాయతీల పరిస్థితి మరి దారుణం..

మండలంలో చిన్న పంచాయతీలు తండాల పరిస్థితి మరి దారుణంగా ఉంది పంచాయతీలలో పనులు చేయకపోతే గ్రామస్తులు మాజీ ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తుంటే ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాక కార్యదర్శిల పరిస్థితి అయోమయంగా మారింది. పంచాయతీలకు వచ్చే ఆదాయ వనరులు తగ్గిపోవడంతో పనులు చేయించేందుకు కార్యదర్శులు అనేక తండాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్ ఉన్న డీజిల్ పోయడానికి డబ్బులు లేక కార్యదర్శులు అప్పు చేసైనా సొంతంగా డబ్బులు పెట్టి డీజిల్ పోయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏది ఎలా ఉన్నా కొన్ని నెలల నుంచి పంచాయతీ కార్యదర్శులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలో ఒక కార్యదర్శికి గత రెండు నెలల నుండి జీతం రాకపోవడంతో బ్యాంకుల నుండి తీసుకున్న ఈఎంఐలు కట్టలేక అప్పుల భారం పెరుగుతుందని వాపోతున్నాడు. మరోవైపు సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేక మల్టీపర్పస్ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారు.

### మూడు నెలల నుండి సిబ్బంది జీతాలకు ఇబ్బందులు

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో నిధుల కొరత ఏర్పడటంతో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. పంచాయతీ పరిధిలోని పన్నులు వసూలు కాక పంచాయతీకి చెందిన ప్రత్యేక నిధులు లేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న గ్రామపంచాయతీలలో 100 శాతం బిల్లులు వసూలు చేసిన కూడా ఆ డబ్బులు కేవలం రెండు లేదా మూడు నెలలు మాత్రమే పనులకు సిబ్బంది జీతాలకు సరిపోతున్నాయి. దీనికి తోడు అక్కడక్కడ సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది పంచాయతీలలో సిబ్బందికి జీతాలు సమయానికి అందక ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది జీతం ద్వారానే వారి కుటుంబాన్ని గడపాల్సిన పరిస్థితి అటువంటి వారికి సరైన సమయంలో జీతాలు అందక పోయినప్పటికీ పారిశుద్ధ పనులలో ఎక్కడ సమస్య రాకుండా కార్యదర్శులు నిరంతరం మల్టీపర్పస్ వర్కర్లతో సహకరిస్తూ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నిరంతరం జరిగేలా కృషి చేస్తున్నారు.

### గ్రామ పంచాయతీల నిధుల విడుదల ఎప్పుడు..?

ప్రత్యేక అధికారుల పాలన ఏర్పడినప్పటి నుండి నిధుల విడుదల లేకపోవడంతో ఒకవైపు మాజీ సర్పంచుల బిల్లుల కోసం ఎదురుచూపు మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులైన కార్యదర్శుల సొంత నిధులతో గ్రామాలలో చేస్తున్న పనుల బిల్లులు మరోవైపు ఇంకెన్నాళ్లు నిధుల విడుదలకు ఎదురుచూపు గ్రామపంచాయతీలలో కార్యదర్శుల కష్టాలు తీరేది ఎప్పుడు ఏది ఏమైనా ప్రభుత్వం అధికారులు స్పందించి గ్రామపంచాయతీల్లో లక్షల రూపాయల పెండింగ్ బిల్లుల మంజూరులో జాప్యం చేయకుండా త్వరగా నిధుల విడుదల చేసి అభివృద్ధిపై ఎటువంటి ప్రభావం పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు జాతీయ సార్వత్రిక సమ్మె

### విజయవంతం చేయాలని కార్మిక సంఘాల పిలుపు

### నేడు సింగరేణిలో సైతం సమ్మె

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జాతీయ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇచ్చింది. దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగంలోని సుమారు 152 ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న సుమారు 90 కోట్ల మంది ఉద్యోగులు సమ్మెకు బాటపట్టనున్నాయి. ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణి, పోస్టల్, రైల్వేలు, విద్యుత్, ఎల్ఐసి తదితర రంగాలకు చెందిన ఉద్యోగులు సమ్మెలో పాల్గొననున్నాయి. ఒకరోజు సమ్మెలో పలు రంగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటున్న క్రమంలో పలు సేవలు నిలవనున్నాయి. సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయాలని ఇప్పటికే ఏఐటియుసి, ఐఎన్టియుసి, సీఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్టియు తదితర సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగింది. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయటం కోసం గేట్ మీటింగ్లు నిర్వహించటం జరిగింది.

**ప్రధాన డిమాండ్లు :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి. సింగరేణిలో నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలి.సింగరేణి కార్మికులకు సొంతింటి పథకంను అమలు చేయాలి.మారు పేర్ల సమస్యను పరిష్కరించాలి.పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ ను రద్దు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ప్రతి నెల రూ. 26000 చెల్లించాలి. ప్రతి కార్మికునికి కనీస పెన్షన్ రూ. 9 వేలు తగ్గకుండా చెల్లించాలి. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రవేటీకరణను నిలుపుదల చేయాలి.విద్యుత్ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలి. అటవీ హక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. ధరల పెరుగుదలను నియంత్రించాలి.పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును తగ్గించాలి.అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసమద్దతు ధర నిర్ధారించాలి. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించాలి.

**సింగరేణిలో సైతం సమ్మె :** ఉత్తర తెలంగాణలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణిలో సైతం ఒకరోజు సమ్మెకు కార్మికులు సైతం సిద్ధం అయ్యారు. సింగరేణిలో సమ్మెతో ఓపెన్కాస్టు, అండర్గ్రౌండ్ గనులలో ఉత్పత్తి నిలిచిపోనున్నది. ఒకరోజు సమ్మెతో సింగరేణి కార్మికులకు ఎటువంటి ప్రయోజనం చేకూరదని, సమ్మెకు దూరంగా ఉండాలని కార్మికులకు సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

**పోస్టల్ శాఖలో సైతం సమ్మె :** దేశంలోని తపాలశాఖలో పనిచేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పోస్టల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇవ్వటం జరిగింది. దీంతో దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామీణ తపాల శాఖ ఉద్యోగులు ఈనెల 9న జరపతలపెట్టిన సమ్మెకు మద్దతు పలికాయి. దీంతో తపాల సేవలు సైతం నిలువనున్నాయి.

**సమ్మెలో పాల్గొనాలి.... బొద్దున వెంకటేశ్వర్లు, ఏఐజీడీఎస్యు జాతీయ నాయకుడు**



కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ జాతీయ అధ్యక్షులు బొద్దున వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. సమ్మెలో భాగంగా హన్మకొండ పోస్టల్ డివిజన్ కార్యాలయం ముందు నిర్వహించే శిబిరంకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

**సింగరేణి కార్మికులు సమ్మెకు మద్దతు పలకాలి... వసునూరి రాజేందర్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి..**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల జేఏసి పిలుపు మేరకు సింగరేణి కార్మికులు మద్దతు పలికి విధులకు దూరంగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**నూతన గనులను చేపట్టాలి.... కొరిమి రాజ్కుమార్, ఏఐటియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి**



సింగరేణి యాజమాన్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నూతన బొగ్గు గనులను చేపట్టి నిరుద్యోగులైన యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి. దేశంలోని బొగ్గు బ్లాక్లను బహిరంగ వేలంలో విక్రయించకుండా సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించాలి.

**కనీస వేతనాలు అమలు చేయాలి....కంపేటి రాజయ్య, సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు**



సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటంతో పాటు నెలకు వేతనం కనీసం రూ. 26 వేలను చెల్లించాలని కోరారు. అదే విధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయటంతో పాటు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

## వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ప్రజలకు సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం రామగుండం నగర పాలక సంస్థలో నూతనంగా విలీనమైన ఎల్కలపల్లి గేట్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు రామగుండం నగర పాలక సంస్థ చేస్తున్న స్ప్రే, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలు కూడా దోమ తెరలు వాడడం, కిటికీలకు జాలీలు అమర్చుకోవడం చేయాలని అన్నారు. ఆ తరువాత శివాజీ నగర్ కూరగాయల మార్కెట్‌లోని మరుగు దొడ్డి నిర్వహణను పరిశీలించారు. గాంధీ చౌరస్తా నుండి రామాలయం రోడ్డులో వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. రీగల్ షూ మార్ట్ రోడ్డులో వీధి వ్యాపారులకు పిఎం స్వనిధి పథకం ప్రయోజనాలను వివరించారు. గంగానగర్‌లోని రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న వాల్ ఆర్ట్ పరిశీలించారు. అనంతరం పికె రామయ్య కాలనీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కిరణ్, కుమార స్వామి, హెల్త్ అసిస్టెంట్ సంపత్, వార్డు అధికారులు సాయి, గంగయ్య, శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్వేత, శమంత, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ ఏరియా పికె రామయ్య కాలనీకి చెందిన పచ్చకామెర్ల వ్యాధితో బాధ పడుతున్న అనారోగ్య బాధితుడు ప్రవీణ్‌కు నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.7500 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఆసుపత్రికి వెళ్లేందుకు డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా విషయం తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పల్లె రమేష్ నీడ మన వంద రూపాయలు సమాజం కోసం గ్రూప్ నుంచి రూ.5వేలు అందించగా, అదేవిధంగా స్థానికులు సంజీత్, గణేష్, ఆశ్రఫ్ అలీ, సాగర్, జలీల్ పాషాలు మరో రూ.2500లను అందజేశారు.

## శుద్ధ జలాన్ని అందించండి

సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియా ప్రభావిత గ్రామమైన జనగామలో సింగరేణి యాజమాన్యం 2023లో సుమారు 6.5లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను నిర్మించి, ప్రారంభించినప్పటికిని, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల తాళం వేసి నిరుపయోగంగా ఉంచారని, తక్షణమే ఇట్టి ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏమైనా మరమ్మతులు ఉంటే చేసి ఉపయోగంలోకి తెచ్చి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జనగామలో మూసివేసిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి, అనంతరం మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు తవ్వకాల కోసం సమీప గ్రామాల భూములను స్వాధీనం చేసుకుని, గ్రామాల్లో అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. గ్రామ ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి నిరుపయోగంగా ఉన్న ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను పునః ప్రారంభించి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## దేశ వ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త కొనరావుపేట:

నేడు నిర్వహిస్తున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఐద్వా మండల అధ్యక్షురాలు జవాజి విమల కోరారు. కోనరావుపేటలో మంగళవారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు దీనికి వ్యతిరేకంగా నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకురాలు పాల్గొన్నారు

## టిఎన్‌జిఓ రామగుండం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

గోదావరిఖని, ప్రభాతవార్త:



టిఎన్‌జిఓ రామగుండం మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం ఎన్టీపీసీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా టిఎన్‌జిఓ సంఘం జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ హాజరై నూతన కార్యవర్గం అధ్యక్షులు డి.జగన్, కార్యదర్శి పి.కృష్ణ, కోశాధికారి డి.రవితేజలచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ఉద్యోగులు కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా సంఘం రాష్ట్ర సంఘం ఇచ్చే ఆదేశాలతో పని చేయాలని, రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ప్రధాన సమస్య సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల సాధనకు టిఎన్‌జిఓ సంఘం ఆధ్వర్యంలో చేసే ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ, సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కొమురయ్య తదితరులున్నారు.

## కార్మికులను బానిసలుగా మార్చేందుకే నాలుగు లేబర్ కోడ్‌లు

- మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే దేశ వ్యాప్త సమ్మె

-ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చడానికే నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. నియంత మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే దేశ వ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయని, సింగరేణిలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2ఎ గని, ఏరియా వర్క్ షాప్‌లలో వేర్వేరుగా జరిగిన గేట్ మీటింగ్‌లలో ఆయన, జెఏసి సంఘాల నాయకులు కచ్చకాయల సదానందం, తుమ్మల రాజిరెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, కట్ట విశ్వనాథంలు మాట్లాడారు. ఈ సమావేశంలో జెఏసి సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, కారంపూరి వెంకన్న, దొంత సాయన్న, బి.శ్రీరాములు, సిహెచ్.చంద్రమోహన్, ఎల్.రాజకిషోర్, రఘుపతి, రాజేందర్, మెండె శ్రీనివాస్, వడ్డెపల్లి శంకర్, నూనె కొమరయ్య, వర్లపెల్లి రవి, డి.లచ్చన్న, బి.రాంచందర్, సిహెచ్.ఐలయ్యతోపాటు జెఏసి సంఘాల కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

కోనరావుపేటప్రభాతవార్త:

కొనరావుపేట మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు బుక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నడు ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం ఎన్నో పథకాలు అందించారని వైయస్సార్ పేద ప్రజల సంక్షేమమే కోరుకునే వారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సెస్ చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు మాంధాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు నాలుక సత్యం పల్లె రవీందర్ రెడ్డి బుర్ర రవీందర్ కాంగ్రెస్ నాయకులు సదానందం ముదాం ప్రదీప్ వెంకటేష్ నవీన్ వినయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఎల్ జి రామ్ హెల్త్ కేర్ , వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని స్థానిక శుభమస్తు కన్వెన్షన్ (టౌన్ హాల్) లో ఎల్ జి రామ్ హెల్త్ కేర్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సౌజన్యంతో అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎల్ జి రామ్ హెల్త్ కేర్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదేశాల మేరకు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హెల్త్ క్యాంపు సందర్శించి సమాజానికి ఉపయోగపడే విధంగా హెల్త్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో ఈ సొసైటీ ద్వారా చాలామంది నిరుపేదలకు ఉచిత వైద్య చికిత్స అందించడం జరిగింది నిరుపేదలకు వైద్య సహాయం అందాలనే ఉద్దేశంతో కరీంనగర్ అపోలో రిచ్ హాస్పిటల్ కు సంబంధించినటువంటి వైద్యుల బృందం వివిధ రకాల వైద్య సేవలు వచ్చినటువంటి ప్రజలకు ఉచిత టెస్టులు అందించి పరీక్షించడం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు .ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు మాట్లాడుతూ...అందరికీ వైద్యం అందాలనే ఒక సదుద్దేశంతో పేదలకు కనీస వైద్య సదుపాయాలు అందాలని ఉద్దేశంతో, పేద ప్రజలకు మెరుగైన వైద్యము సదుద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది. వచ్చినటువంటి రోగులకు ఆస్పత్రి వైద్య సిబ్బందితో తగిన పరీక్షలు చేయించి వారికి అవసరమైనటువంటి పరీక్షలు చేపించి వైద్యుల ద్వారా మందులను రాయించడం జరిగినది. గ్రామాలలో ఉన్నటువంటి నిరుపేదలకు వైద్యం అందించాలని భావనతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమానంతరం హాస్పిటల్ వైద్యులను, యాజమాన్యాన్ని మరియు సహకరించిన వాలంటీర్లను సొసైటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్, ఎల్.జి.రామ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అయిల్నేని సాగర్ రావు మరియు సొసైటీ సభ్యులు,అపోలో హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో సకల సౌకర్యాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ

చందుర్తి జులై 8 ప్రభాతవార్త:

అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం మాల్యాల గ్రామంలో 3 వ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు మంగళ వారం అక్షరభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పిల్లల శరీరక, మానసిక ఎదుగుదలలకు అంగ వాడి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు, అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో అంగవాడి ఉపాధ్యాయులు అనిత. మంజుల.సంధ్య పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశ వ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ బిసిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు పిలుపునిచ్చారు. సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం గోదావరిఖని సిఐటియు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు తుంగపిండి మల్లేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఆర్.కోటంరాజు హాజరై సమ్మె బుక్ లెట్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవననిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న భవననిర్మాణ కేంద్ర చట్టం 1996 తో పాటు అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979లను మార్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ చట్టాల రక్షణ కోసం దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి, నాయకులు పరమేష్, మోహన్, కిషన్, కనకయ్య, మల్లేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## సైబర్ నేరలపై అవగాహన సదస్సు

భీమారం/ మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ఉమ్మడి మేడిపల్లి మండల పోలీసులు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పార్ట్ టైం ఉద్యోగ అవకాశలు, ఆర్డర్ కంప్లీట్ చేయండి డబ్బులు సంపాదించండి అంటూ మెసేజ్లు, పీఎం కిసాన్ యోజన వంటి నకిలీ మొబైల్ అప్లికేషన్ ను వాట్సాప్ ల ద్వారా ప్రజలకు పంపి మోసగించడంపై మేడిపల్లి ఏఎస్ఐ పి. శంకరయ్య ప్రజలకు అవగాహన కల్పించారు. మొబైల్ లో ఎలాంటి యాప్స్ ఫైల్ వంటివి ఓపెన్ చేయవద్దని, అవి ఓపెన్ చేస్తే ఆటోమెటిగ్గా మీ మొబైల్లో ఇన్స్టాల్ అవుతాయన్నారు. మీ మొబైల్ లో ఒకసారి ఇన్స్టాల్ చేసిన తర్వాత ఇది మీ మొబైల్ లోని ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేసి సైబర్ నేరగాలకు ఇస్తుందని, ఆపై బాధితుల వాట్సప్ ఖాతాను ఐజాక్ చేసి అదే నకిలీ లింకుల్ని అతని ఫోన్లో ఉండే కాంటాక్ట్ లిస్టులో ఉన్న నెంబర్లకు పంపించి మీ కాంటాక్ట్ లో ఉన్న వారి అందరిని కూడా మోసపోయే విధంగా చేస్తుందని అన్నారు. సైబర్ నేరగాళ్లు ఉద్యోగ అవకాశాల పేరిట బారి మోసాలు నిర్వహిస్తున్నారని, మీ షో, ఫ్లిప్కార్ట్, అమెజాన్, వాట్సాప్, టెలిగ్రామ్ లాంటి ఆకుల ద్వారా మెసేజ్లు పంపి ప్రోడక్టుకు రేటింగ్ ఇవ్వడం, ఆర్డర్ ను బూస్ట్ చేయడం ద్వారా తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ప్రలోభ పెడతాయని వీటిపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీకు తెలియని నెంబర్ల నుండి వచ్చిన మెసేజ్లను ఏపీకే ఫైలను ఇతరులకు ఫార్వర్డ్ చేయకపోవడమే ఉత్తమమని అలాగే ఏపీకే ఫైలు ఓపెన్ చేసి ఇన్స్టాల్ చేసుకోక పోవడమే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పి సత్తయ్య, కె నాగరాజు, నరేష్, పురుషోత్తం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్ ఆద్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్ధ నికర్సాన నేతల్లో వైయస్ అగ్రగన్యులన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి మండు వేసవిని కూడా లెక్కచెయ్యకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీకి అధికారాన్ని కట్టబెట్టిన దీశాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, ఎస్సి సెల్ అధ్యక్షులు మేదరి లాజర్, సీనియర్ నాయకులు మరిపెల్లి స్వామి గౌడ్, సాయిని గంగారెడ్డి, ముస్కేం జలంధర్ గౌడ్, ఎం డీ యూసుఫ్, వేముల లింబాద్రి, శ్రీపాటి దామోదర్, ఎదులాపురం వేణు, కుంటా శంకర్, దామోరే సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.. .

## బూత్ లెవల్ అధికారులతో జాతీయ శిక్షణ ట్రైనింగ్



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లతో ఎలక్షన్ కమిషన్ ద్వారా జాతీయ శిక్షణ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల తాసిల్దార్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరు ఎలక్షన్ గుర్తింపు కార్డు నమోదు, తొలగింపులో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జాతీయ శిక్షణ ట్రైనింగ్ నిర్వ హించడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, బి ఎల్ వో లు,సూపర్వైజర్లు, గిరిధవార్లు, సీనియర్ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలకు ఆరోగ్య భద్రత కార్డు అందించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఏలు, పిఆర్సిలను ప్రకటించి అదేవిధంగా నగదు రహిత వైద్య సేవలు అందించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని భీమరం మండలంలోని వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయులను కలుస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై చర్చిస్తూ ఉద్యమ కార్యచరణకై సన్నద్ధము చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ నీలిమ, మండల అధ్యక్షుడు గడ్డం తిరుమల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శినాగమల్లరమేష్,లీలన్ కుమార్, అశోక్,ఉపాధ్యాయ పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట్ గ్రామంలో మంగళవారంజిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో బేటి బచావో.. బేటి పడావో.. కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులకు లింగ సమానత్వం, లింగ వివక్షత, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ప్రతి బాలికను చదివించాలని, విద్యు తోనే మహిళా సాధికారత సాధ్యమని, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్ రావు, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం , అశ్విని జిల్లా మిషన్ కోఆర్డినేటర్, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, అనురాధ సఖి టీమ్, ఉపాధ్యాయులు ఆదర్శ కమిటీ మెంబర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వన మహోత్సవం లో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా మొక్కలు నాటగా, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం 2025 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారని, ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారన్నారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని, మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుందన్నారు. ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలని, ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సిబ్బంది టి.ఎం.సి శ్రీరాం, సి.ఓ లు సంధ్యా, గంగారాణి, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ఎనిమిది గంటల పని విధానంను కొనసాగించాలి

ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు

జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు కార్మికులను కట్టుబానిసగా చేసే కార్మిక శ్రమను దోచిపెట్టడానికి మోడీ 4 లేబర్ కోడ్లు అమలుకు పూనుకునే విధానానికి వ్యతిరేకంగా జరిగే నేటి జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని అన్ని రంగాల కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కోరుట్ల డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల చేత దేశవ్యాప్తంగా జరిగే జాతీయ సమ్మె వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని కేంద్ర జాతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 9న జరిగే సమ్మెలో భాగంగా జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమాలుఅన్ని వర్గాల కార్మికులు ఉద్యోగులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలను ప్రతిఘటించాలని పేర్కొన్నారు. ప్రధానంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు తో పాటు కనీస వేతనాల జీవోల ను సవరించి కార్మికులకు నెలకు 26,000 ల వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానత్వం ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మి నెంట్ చేయాలని అంగన్వాడి ,ఆశ, మధ్యాహ్న భోజనం వర్కర్స్ ను స్కీం వర్కర్స్ గా గుర్తించాలన్నారు. సామాజిక భద్రతతో పీఎఫ్ , ఈఎస్ఐ బీమా పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు ఈ నెల 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మధ్యాహ్న భోజనం, అంగన్వాడి, బీడీ, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## ధర్మకార్యాలు చేయించేది సహధర్మచారిని

బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ



**కోరుట్ల, ప్రభాతవార్త :** భర్త చేత ధర్మమైన పనులు చేయించేది కాబట్టి శాస్త్రంలో భార్యను సహధర్మచారిని అన్నారని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం ఖిశ్రీ నారద మహా పురాణ ప్రవచన సప్తాహంఖి 5వ రోజు మంగళవారం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో అలరించింది. సమితి శాశ్వత సభ్యులు రుద్ర సుధాకర్, కోటగిరి లక్ష్మీనారాయణ మొదట గురువందన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రవచనంలో భాగంగా మోహిని, రుక్మాంగద మహారాజు దంపతులు ధర్మబద్ధంగా ఆదర్శ జీవనం గడిపారని మహేశ్వరశర్మ వివరించారు. సంపాదన కోసం, అవసరాల కోసం భర్తను చెడు మార్గాలకు ప్రోత్సహించకుండా భార్య ఎప్పటికప్పుడు నియంత్రించాలని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, వనపర్తి చంద్రం, చౌడారపు శ్రీనివాస్, గుండేటి భృగుమహర్షి, ఎనుగందుల శ్రీనివాస్, కట్టెకోల జనార్ధన్, పిన్నం శెట్టి రాము, రాజేంద్రప్రసాద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అందుబాటు పరిస్థితులపై కలెక్టర్ సమీక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో యూరియా అందుబాటు పరిస్థితులపై కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూరియా నిల్వలు, సరఫరా, రైతులకు అందుబాటు వంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మార్క్ ఫెడ్ మరియు ఇతర ప్రైవేట్ ఎరువుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సీజన్‌లో రైతులకు అవసరమైన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా యూరియా నిల్వలు, డిమాండ్, సరఫరా వివరాలను సమగ్రంగా విశ్లేషించి, సమయానికి ఎరువులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్ల



ద్వారా సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ అంశంలో వ్యవసాయ శాఖ అధికారులు ముందుండి పని చేయాలన్నారు.

# జగిత్యాల వార్త

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ నర్సింగపూర్ గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం రోజున 35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం తో పాటు 13 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అంతకుముందు గ్రామంలో పోచమ్మ హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లో గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేసిందని గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఉచిత కరెంట్ సబ్సిడీ సిలిండర్ ఉచిత బస్ మహిళ సంఘాల ఆర్థిక బలోపేతం అనేక కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారుఐదు కోట్ల తో టి ఆర్ నగర్ వద్ద ఏటీసీ కేంద్రం నిర్మాణం దాదాపు పూర్తి అయిందని యువత ఉపాధికి వృత్తి నైపుణ్యానికి చాలా ఉపయోగం అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి ఎమ్మార్వో శ్రీనివాస్ ఏఈ రాజమల్లయ్య సీనియర్ నాయకులు ముసుకు ఎల్లారెడ్డి పాలేపు రాజేంద్ర ప్రసాద్ బాల ముకుందం నారాయణ రెడ్డి మాజీ సర్పంచులు గడ్డం సరోజనా మల్లారెడ్డి జగడం నరేష్ గంగాధర్ నక్కల రవీందర్ రెడ్డి నరేష్ రాజేశ్వర్ రెడ్డి ప్రకాష్ అంకం సతీష్ మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య కాంతమ్మ నాయకులు తిరుపతి కూడుకల లక్ష్మణ్ రాజా నరసయ్య గ్రామ మండల నాయకులు అధికారులు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు .

# బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ఆర్ కృషి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రైతాంగ ,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఎంతగానో కృషి చేశాడని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కొనియాడారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసిదివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుములాల నుండి వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, వై ఎస్ రాజశేఖర్ అభిమానులు తరలివచ్చారు. వై ఎస్ ఆర్ అమర్ రహే.. జోహార్ వై ఎస్ ఆర్.. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్.. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి..సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి.. మల్లికార్జున ఖర్గే నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు..వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలు వేసి, నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, భారీ కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..రాజశేఖర్ రెడ్డికి జగిత్యాలతో విడదీయరాని అనుబంధం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత అభిమానులు ఉన్న నాయకుడు. పంచె కట్టుకొనే రైతు మూర్తీభవిస్థాడు. దేశంలోనే అత్యంత వరి ధాన్యం ఉత్పత్తి చేయడానికి కారణం ఉచిత విద్యుత్ ఇవ్వడమే..రైతులకు



ఉచిత విద్యుత్ తెరపైకి తీసుకువచ్చారు. ధాన్యం మద్దతు ధర ఇస్తూ, కల్లం కాడ వడ్లు కొనుగోలు చేయాలని భావించి, మహిళ సంఘాలతో కొనుగోలు చేశారు. తప్పా లేదు..తాలు లేదు..హామీ ఛార్జీలు లేకుండా ధాన్యం కొనుగోలు చేశారు. రైతులను రుణ విముక్తులను చేసేందుకు లక్ష రుణ మాఫీ చేస్తే, సకాలంలో అప్పు చెల్లించిన రైతులకు ప్రోత్సాహకంగా రూ.5000 చెల్లించారు. జాతీయ స్థాయిలో గ్యాస్ ధరలు పెరిగినప్పుడు ఆడబిడ్డల పై భారం పడకుండా పెరిగిన ధర రాష్ట్రం భరించింది. ఫీజు రీయింబర్స్మెంట్ తో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సాంకేతిక విద్యా అందించిన ఘనత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ది. ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లకుండా ఫీజు రీయింబర్స్మెంట్ ప్రవేశపెట్టి, అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు.

## రక్తదానం చేసి మానవత్వంచాటుకున్న యువకుడు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల కృష్ణానగర్ కు చెందిన వేల్పుల పుష్ప లత అనే పేషంట్ అనిమియా తో భాదపడుతూ తొంటి కాలు విరిగి ఓం సాయి రామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న క్రమంలో సర్జరీ నిమిత్తం బ్లడ్ గ్రూప్ 0 పాజిటివ్ రక్తం అవసరం పడ్డడంతో తమ స్నేహితుల ద్వారా సమాచారం అందుకున్న తిప్పన్నపేట గ్రామానికి చెందిన నలువాల విష్ణు వర్ధన్ రక్తదానం చేసి మహిళ నిండు ప్రాణాలు కాపాడాడు. మంచి మనసు తో ఇతరులకు సేవ చేసే మనస్తత్వం కలిగి ఉన్న విష్ణు వర్ధన్ ను తిప్పన్నపేట గ్రామ యువకులు గ్రామస్తులు అభినధించారు భాదిత మహిళ కుటుంబ సభ్యులు యువకుడికి కృతజ్ఞతలు తెలిపారు

## ఉపాధ్యాయులకు అటల్ టింకరింగ్ లాబ్ నిర్వహణ లో శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని 6 పీ.ఎం. శ్రీ. ఉన్నత పాఠశాలలకు మంజూరైన అటల్ టింకరింగ్ ప్రయోగశాలల నిర్వహణకై ప్రతి పాఠశాల నుండి ముగ్గురు భౌతిక శాస్త్ర,గణిత శాస్త్ర, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు (18 మంది ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ధరూర్ యందు 7,8 తేదీలలో జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముగింపు సమావేశం లో జిల్లా ఇంచార్జి విద్యాధికారి శ్రీ సత్యనారాయణ గారు మాట్లాడుతూ ఒక్కో పాఠశాలలో 10 లక్షల రూపాయల వ్యయంతో అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ఏర్పాటు జరుగు తున్నదని ఇందులో భాగంగా ఆయా పాఠశాలలకు ఇప్పటికే ప్రయోగ పరికరాలను సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకొని తమ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సామాగ్రి పంపిణీ చేసిన కేంద్రీయ బండార్ హైదరాబాద్ సభ్యులు మనోజ్ కుమార్, దేవేందర్ యాదవ్ ,రవీంద్రనాథ్ ,నరేష్ లు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని కలిసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల నరసయ్య జిల్లా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియామకం కాగా మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. బిట్ల నర సయ్య 2001 నుండి 24 ఏళ్లుగా న్యాయ వాద వృత్తిలో కొనసాగు తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలుగూరీ దామోదర్ రావు, బార్ అసోసియేషన్ సెక్రటరీ అందే మారుతి తదితరులు పాల్గొన్నారు.

## 4 గోల్డ్ మెడల్స్ సాధించిన సింధుకృష్ణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల తారకరామా నగర్ కి చెందిన నేరెళ్ల సింధుకృష్ణ కాకతీయ యూనివర్సిటీ నుండి పీజి ఎం ఏ ఎకనామిక్స్ విభాగంలో 4 గోల్డ్ మెడల్స్ సాధించింది. కాకతీయ యూనివర్సిటీలో 2019 లో పీజీ పూర్తి చేసిన సింధుకృష్ణ యూనివర్సిటీ టాపర్ గా నిలిచింది. దానితో పాటు ఎకనామిక్స్ విభాగంలో 3 వేరు వేరు అంశాలలో తను చేసిన పరిశోధనకు గాను 3 గోల్డ్ మెడల్స్ సాధించింది. తమ కూతురు గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల సింధు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. నిన్న జరిగిన కాకతీయ యూనివర్సిటీ 23 వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. సింధు కృష్ణను ధర్మశాస్త్రా అకాడెమి డైరెక్టర్ స్వరాజ్ కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

## అన్నపూర్ణ అక్షర మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయంలో రూరల్ అర్బన్ మండలాల అన్నపూర్ణ అక్షర మండల సమాఖ్య ల ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి సంబురాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు తెలంగాణ లో మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తరమైన పథకాలను ప్రవేశ పెడుతూ మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్న సందర్భంగా మంగళవారం రోజున ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు రెండు మండలాల్లో ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు వ వివిధ వ్యాపారాలు యూనిట్ల విజయవంతం గా చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయా మహిళా సంఘాల సభ్యులు వారి విజయాలను సభ్యులు తెలియజేశారు ఈ సందర్భంగా యూనిట్ లు నిర్వహిస్తున్న సభ్యులను శాలువా జ్ఞాపి కలతో ఘనంగా సన్మానించారు సెర్ప్ ద్వారా ఇంకా మిగిలి పోయిన మహిళలను కిషోర బాలికలను వృద్ధ మహిళలను దివ్యంగులను నాలుగు రకాలుగా సంఘాలు చేయాలని ఇందుకోసం సిబ్బంది గ్రామ సమాఖ్య సభ్యులు కృషి చేయాలనీ అన్నారు అంతకు ముందు సంబురాలు యొక్క ముఖ్య ఉద్దేశం సమాఖ్యల ప్రగతి భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించారు ఈ సమావేశం లో జిల్లా డి. పి. యం. విజయభారతి మండల ఎపియం వి. గంగాధర్ సి. సి. లు పి. గంగారాం పి. విద్యాసాగర్ జి. శ్రీనివాస్ స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్స్ రాణి సాహిత్య రూరల్ అర్బన్ మండల సమాఖ్య ల అధ్యక్షురాళ్లు మారు.సత్తవ్వ దేశవేని. గంగభవాని కార్యదర్శులు శ్రీలత జమున కోశాధికార్లు కవిత సుమలత అన్ని గ్రామల గ్రామ సంఘం అధ్యక్షురాళ్లు ల్ సిబ్బంది పద్మ సురేందర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వైస్సార్ సేవలు చిరస్మరణీయం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని టిపిసిసి డెలిగేడే కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణను భారత దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దిన మహా నాయకుడు ఎండాకాలం పంటలు నీళ్ల లేక సరిగా పండుతాలేవని ఆలోచించి వరద కాలువ అనే ఒక బ్రహ్మాండమైన కాలువను తవ్వించిన మహా నాయకుడు అందుకే ఈనాడు ప్రతి ఇంట్లో వైయస్సార్ ఫోటో ఉంది అంటే అది ఆయన చేసినటువంటి గొప్ప పనుల వల్లే అని తెలిపారు ప్రధానంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి వందేమారుతి బాపూజీ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ యూత్ నాయకులు బైండ్ల శ్రీకాంత్ కోరే రాజు కుమార్ కోట మహేష్ నవీన్ గోవి శీను రాకేష్ తదిరితేలు పాల్గొన్నారుజువాడి భవన్లో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు...ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రైతు బిడ్డ, ప్రజా నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు మెట్పల్లి జువ్వాడి భవన్ లో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి గణంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత కరెంటు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తూ ప్రజల మండలం పొంది మహానేతగా ఎదిగాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అద్యక్షులు నాయిని సురేష్ గౌడ్, చిలివేరి దిలీప్ గౌడ్,శ్రీధర్, వార్డు ఇంచార్జ గజ రాజారెడ్డి , అబ్దుల్ షకీల్, గంగాధర్, కటకం రాజు, వార్డు ఇంచార్జ బుర్ర మహేందర్ , మల్లాపూర్ మండల యూత్ ఉపాధ్యక్షులు బాల్సని ప్రణయ్ గౌడ్, మెట్పల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి నివాసంలో వైయస్సార్ జయంతి వేడుకలు.....



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కార్మికులు, కర్షకుల అపర భగీరథుడు, తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయులు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు మంగళవారం మెట్టుపల్లి కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ మేరకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ మాట్లాడుతూ.. ప్రాంతీయ భేదం లేకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెనుకబాటుకు గురైన తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, పార్టీలకతీతంగా పాలనలో సంపూర్ణ పారదర్శకత పాటించి ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ నూతల రాజారెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ యమ రాజయ్య, మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ రఫిక్, సింగరి లక్ష్మణ్, గుమ్మిరియాల పోచయ్య, ఎండి తహసీన్, ఆకుల రాము అల్లె నాగరాజు దీటి దీపక్, ఎండి రైసోద్దీన్, ఎండి అజీమ్, పాపేష్ ,ఎండి షరీఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు




## అంటు వ్యాధులు సోకకుండా తగు చర్యలు తీసుకోవాలి

### కమిషనర్ మోహన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



అంటువ్యాధులు సోకకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ మోహన్ సూచించారు పట్టణంలోనిఒక మార్పు అభివృద్ధికి మలుపు100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ 9వ వార్డులో నాళాలను జెసిబి మరియు పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా తీయటాన్ని పర్యవేక్షి ంచినారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని నాలాలను పారిశుద్ధ్య సిబ్బందిచే మరియు జెసిబి ద్వారా తీయించడం జరుగుతుందని లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలు, అప్రమత్తంగా ఉండి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలను సూచించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూస్తున్నామని మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మురికి నీరు నిలవకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించడం జరిగింది అని తెలిపిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ఎండి నిజాం,నరేష్ అశోక్, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## వెండి బంగారు వర్తక సంఘం కార్యవర్గంను సన్మానించిన రాష్ట్ర కాంగ్రేస్ నాయకులు శ్రీనివాస్

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



ఇటీవల నూతనంగా ఎన్నికైన మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్ష కార్యవర్గాన్ని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బిజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం సన్మానించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్షుడు బిజ్జారపు నవీన్, ప్రధానకార్యదర్శి తిప్పర్తి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు గాలిపెల్లి నాగరాజు, కోశాధికారి ఇల్లెందుల ఉదయ్,సహాయకార్యదర్శి తొగిటి నరేష్‌లను శ్రీని వాస్ సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో నాయ కులు అవుట్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి సందర్భంగా మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మెట్టుపల్లి పట్టణంలో 14 వ వార్డులో ఇందిరమ్మ ఇల్ల నిర్మాణంలో భాగంగా ముగ్గు పోయడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వంగ వేణు,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,ఎన్ ఎస్ యూ ఐ పట్టణ ఉపాధ్యక్షులు సమీర్ సర్కార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నమయ్య నరేష్, వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్,మున్సిపల్ అధికరులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా నియమిత్కులెన రాంచందర్ రావును మంగళ వారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షునిగా నియమితులైన రాంచందర్ రావుకు ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లాపూర్‌లో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాసరెడ్డి, ఎక్స్ ఎంపీపీ బద్దాం నర్సారెడ్డి, సేవాలా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరద సురేష్, ఏఎంసీ చైర్మన్ పుష్పతల నర్సయ్య, సింగల్ రెండు డైరెక్టర్ పుంద్ర లక్ష్మారెడ్డి మాట సోమయ్య, సిరిపురం రవీందర్, కంచి రాజు, నిమ్మల జలంధర్, యాతరి శ్రీనివాస్, మరిపెల్లి మల్లయ్య, క్యాతం సురేష్ రెడ్డి, వడ్డే నర్సారెడ్డి, అబ్బురి నాగరాజు, రాఘవులు, నవాతే పండరీగం, మిట్టపల్లి జీవన్ రెడ్డి, క్యాతం వెంకట్ రెడ్డి, నిఘా రవి, బండారి రమేష్, మీరాజ్, కొంపెల్లి రాకేష్,, వడ్డే పాపయ్య, కొమ్ముల శంకర్ రెడ్డి,, కుమ్మరి గణేష్, బొలిశెట్టి భోజన, ఈట్టిది నారాయణరెడ్డి, పోశంపేట గంగాధర్, పెరుమండ రాజేందర్ గౌడ్, మూట పెల్లి లింగారెడ్డి, చిప్ప లక్ష్మణ్, అందే లక్ష్మరాజం, ఓర్సు బాబు, గుండాయి గంగాధర్, కండల గంగాధర్, వడ్ల సురేష్, ముఖ్య నాయకులు కాంగ్రెస్ అభిమానులు అందరు పాల్గొన్నారు.

## ఓదెలలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

ఓదెల ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్య ఐకెపి కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని మండలాలలో సంబరాలు జరుపుకోవడం జరిగిందని మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, బీమా పథకాలు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు, మార్కెట్ సెంటర్ల నిర్వహణ, మహిళలను చైతన్య పరచడానికి శిక్షణా కార్యక్రమాలు మొదలైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టినట్లు సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎం సంజీవ్, ఏపీఎం లతా మంగేశ్వరి, సమైక్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న, సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజకుమారి, అకౌంటెంట్ భవాని, ఆపరేటర్ పవన్ కుమార్, అటెండర్ రామయ్య, గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, వివో ఏలు లతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

సిరిసిల్ల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం వైఎస్ఆర్ 76వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడు అన్నారు. పేద ప్రజలకు ఉచిత విద్య ఫీజు రియంబర్స్మెంట్ అమలుతో ఎంతోమంది పేద ప్రజలు విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు అందజేసిన మహనీయుడు అన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవ లు మారుమూల గ్రామాలకు వైద్య సదుపాయాలను అందించినారన్నారు . సిరిసిల్ల నేత కార్మికులు చనిపోతే లక్ష 50 వేల ఎక్స్గ్రేషన్ అందించారన్నారు. మహిళలకు ఉపాధి కోసం ఐదు లక్షల రుణ సదుపాయాలను కల్పించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి



చేస్తున్న నాయకుడు అన్నారు. సిరిసిల్లలో ఇందిరమ్మ కాలనీలో 4వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లను గత కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు సార్లు పీసీసీ అధ్యక్షుడిగా, ఐదుసార్లు ఎంపీగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించారన్నారు. 2000 సంవత్సరంలో పాదయాత్రతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకున్న మహనీయుడన్నారు. 50 రూపాయల పింఛన్లు 200 రూపాయలు పెంచి పెన్షన్లను అందజేశాడు అన్నారు. ఓటమి లేని అలుపెరుగని నాయకుడిగా సేవలందించాడన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, ఆడెపు చంద్రకళ, చందన, వెంకటరమణ, చక్రధర్ రెడ్డి, ఆకునూరి బాలరాజు, అంకని భాను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ స్కూళ్ల లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

జిల్లాలోని 458 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్టు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జెడ్పి.హెచ్.ఎస్ లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ విద్యార్థులకు కట్టెల పొయ్యి పై ఆహార పదార్థాలు సిద్ధం చేయవద్దని సూచించారు. దీంతో వాతావరణ కాలుష్యం, ఇతర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జిల్లాలోని 458 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ పై సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని



సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధముగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ లపై సిద్ధం చేయనున్నారు. ఇందులో భాగంగా ముందుగా సిరిసిల్ల లోని గీతా నగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్ పై అఘాయిత్యానికి పాల్పడిన దుండగున్ని కఠినంగా శిక్షించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

అంగన్వాడీ టీచర్ పై అఘాయిత్యానికి పాల్పడిన దుండగున్ని కఠినంగా శిక్షి ంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ జూలై 7 న జిల్లాలోని వీర్నపల్లి మండలం మద్దిమల్ల , లొద్ది తండా అంగన్వాడీ టీచర్ మాజోజు స్వరూప విధులు ముగించుకొని సెంటర్ నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో అదే దారిలో ఒక వ్యక్తి ఇంటి వద్ద దింపుతానని బైక్ ఎక్కించుకొని దారి మళ్లించగా టీచర్ కేకలు వేయగా దుండగుడు బైక్ స్పీడ్ గా నడపడంతో బైక్ పై నుండి కింద పడడంతో అంగన్వాడీ టీచర్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు . గాయపడ్డ ఆమెను కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఆసుపత్రిలో చికిత్స అందించడం జరుగుతుందని అంగన్వాడీ టీచర్



స్వరూప పై అఘాయిత్యానికి పాల్పడిన దుండగున్ని వెంటనే కఠినంగా శిక్షి ంచాలన్నారు తలకు గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు ప్రభుత్వపరంగా మెరుగైన చికిత్స అందించాలని అన్నారు . అంగన్వాడి ఉద్యోగులకు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వ పరంగా భద్రతా చర్యలు తీసుకోవాలని అంగన్వాడి ఉద్యోగులందరికీ ప్రభుత్వ పరంగా స్కూటీలను ఉచితంగా అందించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు సూరం పద్మ , జిందం కమలాకర్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ గృహహింస, మహిళలు ఎదుర్కొంటున్న అనేక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్



సభ్యులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోతి, న్యాయవాదులు గెంట్యాల భూమేష్, తిరుపతి, అనుష, అరుణ, అలేఖ్య మరియు 19వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, ఆర్పీలు జ్యోతి, అనుష, కావ్య మహిళలు పాల్గొన్నారు.

## సీత్ల భవాని ఉత్సవాలకు వచ్చిన అధికారులు

**వీర్నపల్లి ప్రభాత వార్త:**

మారుమూల వీర్నపల్లి మండలంలో ప్రతి సంవత్సరం జరిగే గిరిజన ప్రజల సీత్ల భవాని ఉత్సవాలకు హాజరైన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి శేషాద్రి వీర్నపల్లి గ్రామం బాబాయి చెరువు తండా గ్రామంలో నర్సరీ ప్లాంటేషన్ ప్రదేశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమం లో భాగంగా గంతలు తీసి మొక్కలు నాటాలని క్షేత్రస్థాయి సిబ్బందికి తెలిపారు మండలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పశు సంపద అభివృద్ధి చెంది గిరిజన గ్రామాలు పాడి పంటలతో విలసిల్లి ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు



అధికారులను బాబాయి చెరువు తాండ గ్రామంలో జరిగిన గిరిజనుల వేశధారణ నృత్యం ఆటపాటాలు ఆకట్టుకున్నట్టు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ అబ్దుల్ వాజిద్, ఏ.పి. ఓ శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, రణధీర్రెడ్డి, క్షేత్ర సహాయకులు అజ్మీరా రాజు నాయక్ బాబాయి చెరువు తండా గ్రామ పెద్దలు,గ్రామ ప్రజాప్రతినిధులు,నాయకులు,మహిళలు పాల్గొన్నారు

## పెద్దమ్మ ఆలయం వద్ద నీటి సదుపాయం

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండలంలోని ఎర్రనర్సుపల్లి పెద్దమ్మ ఆలయం వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిధులతో మంగళవారం బోర్ వేసినట్లు బీజేపీ మానకొండూరు నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామి పేర్కొన్నారు. దాదాపు 2 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, బూతు అధ్యక్షుడు జెట్టి హరికృష్ణ, బిజెపి నాయకులు దేశెట్టి శ్రీనివాస్, జెట్టి హరికృష్ణ, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ఆవరణలో కేకు కట్ చేశారు. అందరికి ఆదర్శ ప్రాయుడు అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, మాజీ ఎంపిటిసి తీగల పుష్పలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రామస్వామి, మామిడి రాజు ,నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రజినీకాంత్, నవీన్ రెడ్డి, గొడుగు నరసయ్య, యాస తిరుపతి, మామిడి నరేష్ ,ప్రదీప్, బాలరాజు ,ఉస్మాన్, సురేందర్ రెడ్డి మాధవ రెడ్డి పాల్గొన్నారు.

## చలో బైకు ర్యాలీ పోస్టర్ విడుదల

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**

ఈ నెల 12 న పొత్తూర్ నుండి గుండ్లపెల్లి, బెజ్జంకి నుండి బేగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని చేపట్టే బైకు ర్యాలీ విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయాల్లో గెలు పోటములు సహజమని పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బెజ్జంకి మాజీ లీశి లింగాల నిర్మల లక్ష్మణ్, బెజ్జంకి బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులు కేతిరెడ్డి నర్సింహా రెడ్డి, సాధుల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇల్లు కట్టుకొని ఖాళీ ప్లాట్స్ ఉన్నవారికి స్పెషల్ కోటా కింద 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేశామని, వీటిలో వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికే పంపిణీ చేశామని, స్పెషల్ కోట కింద మిడ్ మానేరు నిర్వాసిత గ్రామాల ప్రజలకు నేడు 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, మరో 3 వేల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ విచారణలో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వేములవాడ అర్బన్ ప్రాంతంలోని ముంపు గ్రామాల రిజర్వాయర్ నిర్వాసితులకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితుల శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ దిశగా మనమంతా సంయుక్తంగా పని చేయాలని అన్నారు. భారత దేశంలో ఎక్కడ కూడా పేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయడం లేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పెద్ద ఎత్తున పేదలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. 76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వ్యాపార యూనిట్ల ప్రత్యేకంగా మంజూరు చేసేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ తెలిపారు. పేదల పట్ల కారుణ్యం తో జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ స్టేట్ రిజర్వు నుంచి మొట్టమొదటి సారిగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ప్రభుత్వ విప్ ప్రత్యేక చోరువతో మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు గజాల లోపు మాత్రమే నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే చెల్లింపు లలో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. అమ్మ నాన్న చనిపోయిన కేసులలో పిల్లలకు ఆ ఇల్లు వచ్చేలా చూస్తామని అన్నారు. నేడు 847 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని, వీరు కొత్త సంవత్సరం లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఇతర ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, నాయకులు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలి

**కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

మంచిర్యాల చౌరస్తా నుండి తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వరకు రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించి వేయాలని డిఆర్ఎఫ్, సానిటేషన్ అధికారులు సిబ్బందిని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో మంగళవారం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. నగరంలోని మంచిర్యాల చౌరస్తాను సందర్శించి, పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా నుండి తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వరకు ఉన్న ఫుట్ పాత్, రోడ్డు ఎంక్రోజ్ మెంట్లను పరిశీలించారు. వాటి తొలగింపు పై డిఆర్ఎఫ్, పారిశుధ్య అధికారులకు ఆదేశించారు. అనంతరం తీగలగుట్టపల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. అంగన్ వాడి కేంద్రంకు వస్తున్న విద్యార్థుల వివరాలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో ఏర్పాటు చేసిన ఈ క్లాసు రూమ్ ను తనిఖీ చేసి స్కూల్ అధునీకరణలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాల అధునీకరణ పనుల నాణ్యత ప్రమాణాల పై సంబంధిత కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



మాట్లాడుతూ...నగరంలో రోడ్లు, ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురి కాకుండా అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. మంచిర్యాల చౌరస్తా నుండి తీగలగుట్టపల్లి వరకు రోడ్డును ఫుట్ పాత్ ను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హాస్పిటల్స్, స్టీల్ సిమెంట్ దుకాణాలు, ఇతర వ్యాపార దుకణాలకు జరిమానాలు వేయాలని ఆదేశించారు. నగరంలో ఎవ్వరు ఫుట్ పాత్ లు రోడ్లు ఆక్రమించి వ్యాపారం చేసిన జరిమానాలు విధించాలని అధికారులను కోరారు. ఆక్రమణల ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీస్కోవాలని కోరారు. నగరంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల అధునీకరణ అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాల పై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధునీకరణ పనులన్ని సమక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, సానిటేషన్ ఇన్ స్పెక్టర్ నర్వోత్తమ్ రెడ్డి, డిఆర్ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

వెల్గటూర్, ప్రభాతవార్త, జూలై 08:

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని చెగ్యం గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన 75 వ వన మహోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అధికారుల తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మండలంలో 2లక్షల 18 వేల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత ని నాటిని మొక్కలను సంరక్షి ంచాలని కోరారు. పెంచిన మొక్కలను నరికివేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా కో అపరిటీవ్ అధికారి మనోజ్ కుమార్, ఆర్డీవో మదసుధన్, తహసీల్దార్ ఆర్ శేఖర్, ఎంపీడీఓ జక్కుల శ్రీనివాస్, ఏపీఓ నగునూరి అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, సాంకేతిక సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులు తేవడమే కాకుండా విద్యారంగంలో అనేక సంచలనాత్మక ఫలితాలు సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తునందిస్తూ విద్యా ప్రపంచానికి మార్గదర్శకుడిగా ఉంటున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు, మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి వివిధ కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నరేందర్ రెడ్డి ఒక ఐకాన్ అని, వారు అంకితభావానికి గొప్ప నిర్వచనం అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సాధించిన గొప్ప విద్యావేత్త నరేందర్ రెడ్డి అని వారు ప్రశంసించారు. నరేందర్ రెడ్డి రానున్న రోజుల్లో సమాజానికి అసలైన ప్రజా నాయకుడు అవుతారని, ఆదర్శనీయమైన ప్రతినిధిగా నిలుస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ చౌక్ లో జిల్లా యువజన కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో భారీ కేకు ఏర్పాటుచేసి కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం పండ్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.. ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో నగర శివారులోని ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్లో అన్నదానం నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం వారి ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని వివిధ కాలనీలలో సైతం కాలనీవాసులు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గొప్పగా నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మండలంలోని కందునూరిపల్లి, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి, చిన్న కాల్వల గ్రామాల్లో మంగళవారం సిసి రోడ్లు, డ్రైనేజీలు, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, బోర్ వెల్ శంకుస్థాపనలు చేసి ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు పోసి వారికి మంజూరు పత్రాలను అంద చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. కందునూరి పల్లి లో 56 లక్షల రూపాయల సిసి రోడ్లు డ్రైనేజీలు, నారాయణపూర్ లో 37 లక్షల 50 వేల సిసి రోడ్ డ్రైనేజీలు, 25 ఇందిరమ్మ గృహాల మంజూరు, కొదురుపాక గ్రామంలో 55 లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ దేవునిపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్ బోర్ వెల్ నిర్మాణాలు చేపట్టామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత తమదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ముగింపు

### పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంగా , రాజన్న జోన్ III స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభం కాగా మంగళవారం ముగిశాయి. ఈ డ్యూటీ మీట్ లో ప్రధానంగా ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటీ సబాటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్, పోలీస్ ఫోటోగ్రఫీ , పోలీస్ వీడియోగ్రఫీ. వీటిల్లో విజేతలుగా నిలిచిన వారిని ఎంపిక చేసి వరంగల్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ పోటీలకు పంపించనున్నారు.



**విభాగాల వారీగా డ్యూటీ మీట్ పోటీల్లో విజేతలు:**

1. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలోఫోరెన్సిక్ సైన్స్ వ్రాత పరీక్ష లో కరీంనగర్ కమిషనరేట్ గంగాధర పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్ ఐ వంశీకృష్ణ బంగారు పతకం సాధించగా, కామారెడ్డి జిల్లా గాంధారి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులకు వెండి పతకం రాగా, కరీంనగర్ పోలీస్ కమిషనర్ లోని కేశపట్నం పిఎస్ నందు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శేఖర్ రెడ్డి కాంస్య పతకం సాధించారు...క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినల్ చట్టాలు విభాగంలో సిద్దిపేట కమీషనరేట్ లోని రాయపోల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రఘుపతి బంగారు పతకం సాధించిగా ,కరీంనగర్ కమీషనరేట్ లోని ఎస్ ఐ జి నరేందర్ రెడ్డి వెండి పతకం, కామారెడ్డి జిల్లా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే విజయ్ కాంస్య పతకాలు సాధించారు.మెడికల్ లీగల్ టెస్ట్.కరీంనగర్ కమిషనరేట్ చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ బంగారు పతకం సాధించగా, సిద్దిపేట కమిషనర్ కు చెందిన ఎస్ఐ రఘుపతి వెండి పతకం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు చెందిన గంగాధర్ ఎస్సై వంశీకృష్ణ కాంస్య పతకాలను సాధించారు.లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిబిట్స్ పరీక్షలో.కామారెడ్డి ఎస్సై ఆంజనేయులు కు బంగారు పతకం సాధించగా, కరీంనగర్ కమిషనరేట్ చెందిన ఎస్సై యూనస్ కు వెండి పతకం, మెదక్ జిల్లా ఎస్సై శంకర్ కాంస్య పథకాలను సాధించారు.ఫింగర్ ప్రింట్ సైన్స్ నందు, కరీంనగర్ కమిషనరేట్ కు చెందిన ఎస్ఐ యూనస్ గోల్డ్ మెడల్ సాధించగా, కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్ఐ ఆంజనేయులు సిల్వర్ మెడల్, కరీంనగర్ కమిషనరేట్ కు చెందిన ఎస్ఐ బి వంశీకృష్ణ బ్రాంజ్ మెడల్ సాధించారు.క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ పరీక్షలో,కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్సై ఆంజనేయులు బంగారు పతకం సాధించగా , కరీంనగర్ కమిషనర్ కు చెందిన ఎస్ఐ యూనస్ వెండి పతకం సాధించగా, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఎస్ఐ సిహెచ్ గణేష్ కాంస్య పతకాలను సాధించారు.పోలీస్ పోర్ట్రైట్ పరీక్షల్లో, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రసన్న కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా, కామారెడ్డి జిల్లా కు చెందిన ఎస్ లక్ష్మీ మ్రనారాయణ సిల్వర్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన ఎండి అశ్వక్ బ్రాంజ్ మెడల్ సాధించారు .2. యాంటీ సాబెటేజ్ చెక్ లోగ్రౌండ్ సర్చ్ నందు,కరీంనగర్ కమీషనరేట్ కు చెందిన వి సంతోష్ వి వెంకటేష్ లు గోల్డ్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన కానిస్టేబుల్ ఎస్ రవీందర్ జై నర్సింహులు సిల్వర్ మెడల్ సాధించారు.రూమ్ సర్చ్ నందు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్స్ అయిన ఎం శ్రవణ్ కుమార్ జి కిరణ్ కుమార్ లు బంగారు పతకం సాధించగా, కరీంనగర్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుళ్ళు ఈ చంద్రమోహన్, బి కిరణ్ కుమార్ లు సిల్వర్ మెడల్ సాధించారు.వెహికల్ సెర్చ్ నందు,సిద్దిపేటకమీషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ బి శ్రీనివాస్ ,ఎం శంకర్ లకు గోల్డ్ మెడల్ రాగా, కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అయిన పి ఎల్లారెడ్డి రామచంద్రం లకు సిల్వర్ మెడల్ సాధించగా, ఎస్.ఎస్ శ్రీనివాస్, వి రాజులకు బ్రాంజ్ మెడల్స్ దక్కినవి.యాక్సెస్ కంట్రోల్ నందు,మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబులు ఎం దుర్గాప్రసాద్, కే సిద్దిరాములు గోల్డ్ మెడల్ సాధించగా , కరీంనగర్ కమిషనరేటుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ టి రమేష్, ఏ మహేష్ లకు సిల్వర్ మెడల్ రాగా, సిద్దిపేట కమిషనర్ కు చెందిన పోలీస్ కానిస్టేబుళ్లు ఎస్ఎస్ శ్రీకాంత్ లకు బ్రాంజ్ మెడల్ దక్కినవి.3. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్. ట్రాకింగ్ నందు,సిద్దిపేట కమిషనరేటుకు చెందిన డాగ్ హ్యాండ్లర్ పోలీస్ కానిస్టేబుల్ జి శంకర్ కు గోల్డ్ మెడల్ సాధించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన డాగ్ హ్యాండ్లర్ పోలీస్ కానిస్టేబుల్ జి శ్రీనివాస్ సిల్వర్ మెడల్ సాధించాడు.నార్కోటిక్ నందు,సిద్దిపేట కమిషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ పి అజయ్ గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమిషనరేట్ చెందిన ఏ శంకర్ సిల్వర్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ వి శ్రావణ్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు.ఎక్స్లోసివ్ నందు, సిద్దిపేట కమీషనరేట్ కు చెందిన డాగ్ హ్యాండ్లర్ పోలీస్ కానిస్టేబుల్ పి వెంకటేష్ గోల్డ్ మెడల్ సాధించగా కే శ్రీకాంత్ లకు సిల్వర్ మెడల్ దక్కింది.4. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్.కంప్యూటర్ అవేర్నెస్, ఆబ్జెక్టివ్ టెస్ట్ లో,మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎస్ సతీష్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమీషనరేటుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఏం సతీష్ కుమార్ సిల్వర్ మెడల్, కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఏ చిరంజీవి బ్రాంజ్ మెడల్ సాధించారు. ఆఫీస్ ఆటోమేషన్ నందు, సిద్దిపేట కమీషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ యూ భాస్కర్ గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమీషనరేట్ కు చెందిన జి అనిల్ కుమార్ సిల్వర్ మెడల్, మెదక్ జిల్లా ఐటీ సెల్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్ సతీష్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు.ప్రోగ్రామింగ్ ఎబిలిటీ నందు,కరీంనగర్ కమిషనర్ కు చెందిన ఫోరెన్సిక్ ల్యాబ్ కానిస్టేబుల్ జి సంతోష్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా సిద్దిపేట కమిషనరేటు ఐటి సెల్ పోలీస్ కానిస్టేబుల్ పి రమేష్ సిల్వర్ మెడల్, కామారెడ్డి జిల్లా రాజంపేట పోలీసు ఏ చిరంజీవి బ్రాంజ్ మెడల్ ను సాధించారు.5. పోలీస్ ఫోటోగ్రఫీ విభాగం నందు, మెదక్ జిల్లాకు చెందిన ఎం శ్రీధర్ గౌడ్ గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమిషనరేటుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ మల్లేశం బ్రాంజ్ మెడల్స్ సాధించారు.6. పోలీస్ వీడియోగ్రఫీ. మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రీధర్ గౌడ్ గోల్డ్ మెడల్ సాధించగా, అదే జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కే శ్రీధర్ సిల్వర్ మెడల్స్ నుసాధించారు.

ఈ కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , అడిషనల్ డీసీపీ ఏ ఆర్ భీం రావు , ఏసీపీ లు విజయ్ కుమార్, వేణుగోపాల్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డీట్ యాప్ పట్ల యువత, విద్యార్థులకు అవగాహన కల్పించాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉపాధి మార్గం చూపే ఏఐ ఆధారిత మొబైల్ యాప్ డీట్ పట్ల విస్తృత అవగాహన కల్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో డిస్టిక్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, సంస్థలు, గ్రానైట్స్, రైస్ మిల్లులు ఈ యాప్ లో రిజిస్టర్ అయ్యేవిధంగా చూడాలన్నారు. ప్రైవేట్ సంస్థల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఐటిఐ, పాలిటెక్నిక్ తదితర కళాశాలల ఫైనల్ ఇయర్ విద్యార్థులు, యువత, స్కిల్ వర్కర్లు ఈ యాప్ లో నమోదయ్యేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎంప్లాయర్లు తమకు కావలసిన అర్హత కలిగిన వారిని ఎంపిక చేసే అవకాశం ఉంటుందని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేకమందికి ఉపాధి మార్గాలు లభిస్తాయని తెలిపారు.ఈ సమావేశంలో మెప్మా పీడీ వేణుమాధవ్,నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సాల్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శ

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని వెల్ది గ్రామ మాజీ ఎంపీటీసీ కలకుంట్ల లక్ష్మి శ్రీ రామ చందర్రావు, తల్లి మాణిక్యమ్మ ఇటీవల మృతి చెందింది. మంగళవారం రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాజీ ఎంపీటీసీ లక్ష్మి శ్రీ రామచంద్రరావు ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకుంట కోరుకంటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా చేపట్టాలి

### -కలెక్టర్ పమేల సత్పతి

**మానకొండూర్, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తెలిపారు. మంగళవారం మండలం లింగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారు తాళ్ల భాగ్య కుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని, దశలవారీగా డబ్బులు జమ చేయిస్తామన్నారు. లబ్ధిదారు ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తవుతున్నందున లక్ష రూపాయలు జమ చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి శ్రీ, ఏపిఓ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుస్మిత, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మొక్కలు నాటితే ప్రాజెక్టు వర్క్‌గా మార్కులు...

◆ప్రభుత్వ పాఠశాల లో మొక్కల పంపిణీ

◆అన్నారం హైస్కూల్ హెచ్ఎం సుదర్శనం

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థుల కు మొక్కలు, విత్తనాలను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలుమాసు సుదర్శనం మాట్లాడుతూ... పూర్వ కాలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి ఆవరణలో కూరగాయలు, పూల మొక్కలు కళకళలాడుతూ దర్శనమిచ్చేవని, ప్రస్తుత కాలంలో అన్నింటిని కొనుక్కు రావడం అనే ఆనవాయితీ వచ్చిందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల్లో మొక్కలు పెంచే అభిరుచిని పెంపొందించడానికి ప్రతి విద్యార్థికి ఆరు టమాట మొక్కలు, ఆరు వంకాయ మొక్కలు, వీటితోపాటు సొరకాయ, బీరకాయ, అలీసెంత, బెండకాయ, పాలకూర, విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పిల్లలు వారి ఇంటి వద్ద తల్లిదండ్రుల సహాయంతో మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటే, విద్యార్థులందరికీ బయాలజీ సబ్జెక్టు నందు ప్రాజెక్టు వర్క్ గా మార్కులు ఇస్తామన్నారు. అదే విధంగా కూరగాయలు పండించడంలో కలిగే ఆనందాన్ని విద్యార్థులకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, దూడం శ్రీనివాస్, వి జయేందర్ రెడ్డి,కూర శ్రీనివాస్, కోటగిరి వీరాచారి, ఎర్రం రాజు మమత, కారంపూడి శ్రీవాణి, ఆదుర్తి శైలజ ,మరి జైపాల్ రెడ్డి, దీకొండ వీరన్న, ఆకుల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# హుజురాబాద్ డివిజన్‌లో.. ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**జనహృదయ, దివంగత నేతకు..**
**నేటికి జేజేలు కొడుతున్న ప్రజలు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆరోగ్య శ్రీ పథకంతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జిల్లా టిసిసి అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారయణ, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆదేశానుసారం హుజూరాబాద్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులు జయంతి వేడుకలను నిర్వహించారు.

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో కాంగ్రెస్ నేత సందమల్ల నరేష్, కొత్తగట్టు చక్రపాణిల ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ 76వ జయంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వృద్దులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత నరేష్ మాట్లాడుతూ నాటి ఉమ్మడి రాష్ట్రానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన స్వర్ణయుగం అన్నారు. అలాంటి మహానేతను రాష్ట్ర ప్రజలు కోల్పోవడం దురదృష్టకరమని, ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని నరేష్ కొనియాడారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం ద్వారా లక్షలాది నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునే ఘనత వైఎస్సాఆర్‌కే దక్కుతుందన్నారు. నాటి వైఎస్సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారు సంక్షేమ పథకాలు గడప గడపకు అందిస్తుందని ఆయన కొనియడారు. ఈ కార్యక్రమంలో ఎస్ బాబు, రాఘవేంద్ర, కేశర్ భిక్షపతి, డి బాబు, జి శ్రీకాంత్, తిరుపతి, అనిల్, రమేష్, నాగరాజు, రవితేజలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్‌లో మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్నల ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సుంకరి రమేష్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడినాడని, వైఎస్సాఆర్ సేవలు మరవలేనివని రమేష్ కొనియాడారు. ప్రజాసేవకు ఆయన జీవితం అంకితం చేసి, నిస్వార్థ సేవకుడిగా పేరు తెచ్చుకున్న నేత వైఎస్సార్ అని, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతుబంధువుడు, అపర భగీరథుడు రాజశేఖరుడు కోట్లాది పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని రమేష్ పేర్కొన్నారు. జనహృదయనేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నేటికి ప్రజలు ఆయన చేసిన సేవలకు జేజేలు కొడుతున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు, పాలు, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి శివకుమార్, యండి సలీం, పిట్టల రమేష్, పాతకాల అనిల్, దొడ్డె నవీన్, ఆడెపు కిరణ్, పిడుగు భాగ్య, యండి సజ్జు, పంజాల అజయ్, ప్రవీణ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దికుమార్ ఆధ్వర్యంలో జనహృదయనేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రామాలయం కూడలిలో వైఎస్సాఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత పెద్ది కుమార్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక వైద్యుడిగా ప్రజలకు సేవలు ప్రారంభించి, అంచలంచెలుగా రాజకీయాలలో ఎదిగి, పీపుల్స్ లీడర్‌గా ఎదిగాడని పెద్ది కుమార్ కొనియాడారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్రల ద్వారా వైఎస్సాఆర్ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుని కాంగ్రెస్ పార్టీని 2004లో అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. ప్రజాసంక్షేమం అంటే ఏమిటో..? నిబద్దతతో, అంకుటిత దీక్షతో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన నాయకుడని కుమార్ కొనియాడారు. రైతుల సంక్షేమం ఫ్రీ ఎలక్ట్రిసిటీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మెడికల్ స్కీం, ఇందిరమ్మ హౌసింగ్, పెన్షన్ల పెంపు, ఫీజు రియంబర్స్‌మెంట్, 108 వాహన సేవలు ప్రజలు నేటికి మర్చిపోరన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక సమస్యగా గుర్తించి, మావోయిస్టులతో మధ్య వర్తుల ద్వారా శాంతియుత చర్చలు జరిపిన శాంతిదూత అని పెద్ది కుమార్ కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఇల్లందకుంట సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ, బుర్ర రమేష్, మహేష్, ప్రశాంత్, పరమేశ్వర్, చిరంజీవి, మల్లేష్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రాజేందర్, మీన రాజయ్య, యం రమేష్, యం తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. డివిజన్‌లోని కమలాపూర్, వీణవంక, శంకరపట్నం, సైదాపూర్ మండల కేంద్రాలలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఘనంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# హుజూరాబాద్ వార్త



## ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందీగా బాధ్యతలు నిర్వర్తించాలి

**కమలాపూర్, ప్రభాత వార్త:**



భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందీగా బాధ్యతలు నిర్వహించాలని కమలాపూర్ మండల తహశీల్దార్ సురేష్ అన్నారు. కమలాపూర్ మండల జడ్‌పిహెచ్‌ఎస్ బాయ్స్ హైస్కూల్ నందు బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు, సిబ్బందికి ఎన్నికల నిబంధనలు నిర్వహణ తీరుపై అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8ల విచారణ, నివేదిక సమర్పించడం, బూత్ లెవల్ అధికారి యాప్ వాడకం, ఓటర్ల జాబితా శుద్ధీకరణపై అవగాహన కల్పించారు. ఆ దిశగానే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల పరిధిలోనే విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మార్వో కనకయ్య, జమ్మికుంట ఎమ్మార్వో వెంకట్ రెడ్డి, మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, బిఎల్వోలు, అంగన్‌వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి



**కమలాపూర్, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, మర్రిపల్లి గూడెం, గుండేడు, కన్నూరు, భీంపల్లి తదితర గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశాలను నిర్వహించి ఉపాధ్యాయ, విద్యారంగ ఉద్యమాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలన్నింటిని సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, వివిధ యజమాన్యాల కింద కొనసాగుతున్న పాఠశాలలు అన్నింటిని ఒకే గొడుగు కిందకి తీసుకువచ్చి కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతానికి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీరామాంజనేయులు మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు పలిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, టిపిటిఎఫ్ కమలాపూర్ మండల అధ్యక్షులు ఉజ్జేతుల రాజు, ప్రధాన కార్యదర్శి లకుం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, గొడిశాల రమేష్, నిగ్గుల భిక్షపతి, అత్తె శ్రీనివాస్, శ్రీరాములు, గుమ్మడి ప్రసాద్, భద్రయ్య పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత వల్లనే వ్యాదులను అరికట్టవచ్చు..

**మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నీరు నిల్వ ఉన్న చోట దోమ తన అండాలను విడుదల చేసి వాటి పెరుగుదల చేస్తుందని, వాటిని నివారించడానికి మున్సిపాలిటీ పరిధిలోని హరితనగర్‌లో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో 100రోజుల కార్యక్రమంలో ఆయిల్ బాల్స్ నీటిలో విడుద చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో సీజనలన వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ ఉన్న చోట దోమలు అధికంగా పెరుగుతాయని, వాటిని నివారించడానికి ఆయిల్ బాల్స్ విడిచిపెట్టినట్లు ఆయన తెలిపారు. జూన్ 2 నుండి సెప్టెంబర్ 9వరకు నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమాలలో మున్సిపల్ మార్పుల అభివృద్ధి వైపు అనే నినాదంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ ఉన్న వారు వారి ప్లాట్స్‌ను చెత్త, చెదారాలతో లేకుండా ఉంచుకోవాలని పలుమార్లు నోటీసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ వర్షకాలంలో ప్రజల ప్రాణాలకు ఆటంకం కల్గించే అటువంటి ప్లాట్లలోని యజమానులు ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ అయాజ్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో మున్సిపల్




ఏఈలు, టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతూ వార్డులలో ఎక్కడ రోడ్లు, డ్రైన్‌లు అవసరమవుతాయో పూర్తి వివరాలు సేకరించి, ఆ వివరాలను డిఎంఏ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. 15-20 రోజులలో నిధులు మంజూరు కావచ్చని, నిధులు మంజూరు కాగానే వార్డులలో అవసరమయ్యే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని కమీషనర్ మహ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, ప్రజాప్రతినిధులు సాయిని రవి, శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, మున్సిపల్ సిబ్బంది ఉస్మాన్ పాషా, మున్సిపల్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## కమలాపూర్ ఎస్ఐగా అనంతగిరి మధు బాధ్యతల స్వీకరణ

**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం నూతన ఎస్ఐ గా అనంతగిరి మధు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతానని తెలిపారు. మండలంలోని ప్రజలందరికి అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సమన్యాయం అందిస్తానని తెలిపారు. మండలం లోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారంటే... సింగరేణికి రూ.76 కోట్ల నష్టం

**-సమ్మె ఆలోచన విరమించి, లక్ష సాధనకై పాటుపడదాం**
**-సింగరేణి ఆర్జీ I జీఎం డి.లలిత్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

నేడు జరిగే సమ్మెలో పాల్గొన్నారంటే సింగరేణికి రూ.76 కోట్ల నష్టం వాటిల్లుతుందని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ గనులు, డిపార్ట్మెంట్ల అధికారులతో జీఎం మంగళవారం సమీక్ష నిర్వహించారు. కొన్ని కార్మిక సంఘాలు నేడు ఒక రోజు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, దీంతో సింగరేణి ఉద్యోగులకు సంబంధించి ఏ అంశం కూడా లేదని, సమ్మె ఆలోచన విరమించి, విధులకు కావాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి పరిధిలో తీర్చగలిగే డిమాండ్ ఏమైనా ఉంటే వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కానీ ఇలా సమ్మెకు దిగడం సమంజసం కాదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు లక్ష్యం, జులై, ఆగస్టు మాసాలలో అధిక వర్ష పాతం ఉన్నందున నిర్దేశించిన లక్ష్యం కొరకు ఓపెన్‌కాస్టుల నుండి ప్రతిరోజు ఉత్పత్తి సాధించి, నిరంతర విద్యుత్ కోసం పాటుపడాలన్నారు. ఒక రోజు సమ్మెలో పాల్గొంటే కార్మికులు వేతనాల రూపంలో రూ.13.07 కోట్లు కోల్పోతారని, ఒక్కరోజు ఉత్పత్తి 1.92 లక్షల టన్నులు నష్టపోవాల్సి ఉంటుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27



మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, దాని ద్వారా కార్మికులకు లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్‌లు చెల్లించడంతోపాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 72. మిగిలిన టన్నులకు గాను జ్యూలై 1వ తేదీ వరకు కేవలం 22.4 శాతం మాత్రమే ఉత్పత్తి సాధించడం జరిగిందని, కావున సమ్మె ఆలోచన విరమించి, లక్ష్య సాధనకై పాటుపడదామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజీఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, రమేష్, ఓసిపి 5 ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఎసిఎంఓ డాక్టర్ అంబిక, అధికారులు శివ నారాయణ, జితేందర్, ఫైడిశ్వర్, జితేందర్ సింగ్, ధనలక్ష్మి భాయి, అనిల్ గబాలే, పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, రాజేష్, వర్రప్రసాద్, వీరారెడ్డి తదితరులున్నారు.

# విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ, ల్యాపారాటమీ సర్జరీలు

**-వైద్య బృందాను అభినందించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రో స్కోపిక్, ల్యాపారాటమీ సర్జరీలను జిల్లా వైద్య బృందం నిర్వహించింది. పెద్దపల్లి పట్టణానికి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ నెక్‌లో స్టోన్ ఉండడం వల్ల కరీంనగర్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిటై ఇఆర్‌సిపి స్టేటింగ్ చేయించుకుంది. ఈమె తీవ్రమైన గ్లాడ్ బ్లాడర్ ఇన్ఫెక్షన్, పాక్రియస్ ఇన్ఫెక్షన్‌లతో బాధ పడుతూ మూడు రోజుల క్రితం డాక్టర్ కె.శ్రీధర్‌ని సంప్రదించగా, వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్‌ను అడ్మిట్ చేసుకున్నారు. నేడు సదరు మహిళకు జిల్లా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో లాప్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్, జనరల్ సర్జరీ డాక్టర్ సాయి ప్రసాద్, మత్తు వైద్యులు డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ స్వాతి విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించారు.అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 35 సంవత్సరాల ఒక మహిళ ఉదయం ఓపిలో తీవ్రమైన కడుపు నొప్పితో రాగా వెంటనే స్కానింగ్ చేస్తే గర్భ సంచి పక్కకు ఉన్న అండాశయము మెలిక పడి గ్యాగ్రినుగా మారడం జరిగింది. ఇదే మహిళకు కడుపులో ఒక్క లీటర్ వరకు రక్త స్రావం జరిగింది. వెంటనే స్పందించిన వైద్యులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ సౌరయ్య, డాక్టర్ కె. శ్రీధర్ సర్జరీ నిర్వహించి చెడిపోయిన భాగాన్ని తొలగించారు. ఎమర్జెన్సీలో స్పందించి ఈ సర్జరీ చేయడం వల్ల ఆ మహిళకు ప్రాణాపాయ ముప్పు తప్పింది. జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య బృందాన్ని అభినందించారు.



# బిసి రిజర్వేషన్ పెంపునకు ఈ నెల 17న రైలు రోకో

**జాగృతి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచి, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు ఈ నెల 17న రైలు రోకో చేపట్టనున్నట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేష్ తెలిపారు. రైలు రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 17న రైల్ రోకోలో జిల్లా జాగృతి నాయకులు, బిసి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అద్దె సదానందం మాట్లాడుతూ రాజ్యాధికారం లక్ష్యంగా బీసీల అభ్యున్నతి కోసం ఈ పోరాటంలో కలిసి ప్రతీ ఒక్కరు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోల్సాని హారిక, బొల్లం భూమేష్, బొగ్గుల సాయి కృష్ణ, తోట హరీష్ గౌడ్, సకినాల ప్రతాప్, సతేంద్ర కొమురయ్య, నూనె శరత్, ఆకుల సాంబ శివరాజ్, సిద్ద సతీష్, రమేష్, బొంకూరి ఐలయ్య, మాలిక్, శ్రీకర్, సునీల్, సన్నీ, తదితులు

# సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఏరియా ఆసుపత్రిని సంస్థ డైరెక్టర్ (పిఎఅండబ్ల్యూ) గౌతం పొట్రు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైరెక్టర్ ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి సందర్శించారు. అవుట్ పేషంట్స్, ఇన్ పేషంట్స్ వివరాలు అడిగితెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గుండెకు సంబంధించిన క్యాత్ లాబ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వార్డులు తిరిగి తనిఖీ చేశారు. జనరల్ సర్జన్, ఇఎన్‌టి డాక్టర్ల కొరత ఉన్నందున త్వరగా నియమిస్తామని తెలిపారు. అలాగే ఆర్థోసర్జన్స్ చాలా బాగా ఆపరేషన్ చేస్తున్నందున్న ఆర్థో సంబంధించిన కేసులు ఇక్కడే చేయాలని ఆయన చెప్పారు. అనంతరం డైరెక్టర్‌ను ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, ఎసిఎంఓ డాక్టర్ అంబికా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డిజిఎం సివిల్ వర్రప్రసాద్, డిజిఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఆసుపత్రి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్, పిఒ ఎబి మురళీ, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# పెద్దపల్లి వార్త

## కాలనీలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రోగాలు రావని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం మూడో వార్డులో తడి, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో చెత్తను , ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని వార్డు ప్రజలకు సూచించారు. మెయిన్ రోడ్, శ్రీరాంపూర్ రోడ్ లను పరిశీలించి చెత్తని ఎప్పటికప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి అది సూచనలు చేశారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజు సమ్మె చేస్తే సింగరేణి రూ.76కోట్ల నష్టం

**సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఉద్యోగులు ఒక్క రోజు సమ్మె చేస్తే కంపెనీకి సుమారు రూ.76 కోట్లు నష్టం వాటిల్లు తుందని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు వేతనాల రూపంలో సుమారు రూ.13.07 కోట్లు కోల్పోతారని, అలాగే ఒక్క రోజు ఉత్పత్తి నష్టం 1.92 లక్షల టన్నులకు నష్టం జరుగుతందని తెలిపారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జరిపే ఒకరోజు సమ్మెకు సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఉద్యోగులు దూరంగా ఉండి యథావిధిగా విధులకు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 పంప్ సెక్షన్‌లో ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేద ప్రజల కోసం ఎనలేని సేవలు చేశారని అన్నారు. 108 వాహనాలు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్మెంట్, రైతులకు బ్యాంకు రుణాల మాఫీ చేశారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం శ్రీనివాస్, ఈ నాగరాజు, లక్ష్మణాచారి, కృష్ణమూర్తి, రాయలింగు, పి.మల్లన్న, కుమారస్వామి, వాసు, అన్వర్, శ్రీనివాసు, స్వామి, రవికుమార్, ఆకుల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



# కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఇన్చార్జి ల నియామకం

**మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త,** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి చేరవేసేందుకు గ్రామస్థాయి ఇన్చార్జిలను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు తెలిపారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ఇన్చార్జిలను నియమించినట్లు తెలిపారు ఆర్నకొండగ్రామానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ రాగంపేట గ్రామానికి మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణారి రేవెల్లి గ్రామానికి అనుమాండ్ల సత్యం పెద్ద కుర్మపల్లి గ్రామానికి మాజీ కౌన్సిలర్ కొట్టెఅశోక్ దేశాయిపేట గ్రామానికి మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి మంగళపల్లి గ్రామానికి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్‌రెడ్డి చిట్యాల పల్లి గ్రామానికి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు గుమ్లాపూర్ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ సాంబయ్య పల్లె గ్రామానికి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కదారి శంకర్ మల్లన్న పల్లె గ్రామానికి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ కాట్నపల్లి గ్రామానికి పార్టీ సీనియర్ నాయకులు మావురం రాములు కోనేరు పల్లె గ్రామానికి మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముధం తిరుపతి గౌడ్ రుక్మాపూర్ గ్రామానికి ముద్దం తిరుపతి గౌడ్ చాగంట గ్రామానికి నిజానపురం చందు కొన్ని కుంట గ్రామానికి గుర్రం రాజేందర్ రెడ్డి భూపాలపట్నం గ్రామానికి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ వెదురుగట్ట గ్రామానికి కొట్టే అశోక్ లను నియామకం చేసినట్లు తెలిపారు. వారం రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీ పరిస్థితులను డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డికి నివేదికలను అందజేయాలని కోరుకోరారు

# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చరిత్రపుటల్లో చిరస్మరణీయం

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త,** దివంగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చరిత్రపుటల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్అన్నారు ఈ మేరకు వైయస్సార్ 76 వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందలని ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించా రన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్ నాయకులు



గుర్రం రమేష్,కదారి శంకర్, తోడేటి దేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ల స్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు పెరుకా శ్రీనివాస్,ఎమండ్ల రాజమల్లు,హన్మంతు రెడ్డి,పాలారి ప్రసాద్, జహంగీర్, కోలపూరి శ్రీకాంత్,పెద్ది శ్రీనివాస్,చిల్ల శంకర్, కల్లేపెల్లి ప్రేంకుమార్, బండారి రాజేష్, సామిడి శ్రీనివాస్,దొంత శ్రీధర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**పండ్ల తోటల పెంపకంతో ఆర్థిక వృద్ధులు బాటు**

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి పల్లె కమలాకర్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త,** రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి పల్లె కమలాకర్ రెడ్డి డివిజనల్ అధికారి రోహిత్ చింతల మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన2025 26 ఆర్థిక సంవత్సరానికి ఉద్యాన శాఖ పథకాలపై రైతు అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు పండ్ల తోటల పెంపకం కూరగాయల సాగు పూల సాగు యాంత్రిక పరికరాలు సూక్ష్మ నీటిసేద్యం ఆయిల్ ఫామ్ సాగు తదితర పథకాలకు నగదు రూపంలో రాయితీలను ప్రభుత్వం అందజేసి ప్రోత్సహిస్తుందని తెలిపారు రైతులు పట్టా పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ పాస్ ఫోటో సైజ్ ఫోటో జిరాక్స్ కాపీలను ఉద్యాన అధికారికి అందజేసి రాయితీలను పొందవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ ఉద్యాన అధికారి రోహిత్ చింతల మండల ఏఈవోలు ఫీల్డ్ ఆఫీసర్లు వంశీ పలు రైతులు పాల్గొన్నారు

# మల్యాలలో వైయస్ఆర్ జయంతి

**మల్యాల,ప్రభాతవార్త,** మల్యాల మండల కేంద్రంలోని సోనియా గాంధీ గుడి వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని స్థానిక కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ మహిళలకు పావుల వడ్డీ రుణాలు ఇందిరా జలప్రభ రాజీ యువశక్తి భూ పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు బడిబాట 108 వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ రెడ్డి ఆదిరెడ్డి, తిరుపతి ,లక్ష్మణ్, ఇమామ్, సంజీవ్, నరసింహా రెడ్డి, అనిల్ ,వెంకటేష్ ,శ్రీనివాస్, బాబు, మారుతి పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**గంగాధర,ప్రభాత వార్త,.** గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద రూ. 6,40,000/ ఆర్థిక సహాయం మంజూరు కాగా. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యా లయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమ్మాలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, ఏఎం సి వైస్ చైర్మన్ తోట కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య,సత్తు కనకయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, ఏఎం సి డైరెక్టర్ రుద్ర మల్లేశం, గుజ్జుల బాపురెడ్డి, ముద్దం నగేష్, దోమకొండ మహేష్, కోలపురం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# బి.ఎల్.ఓలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇల్లు సందర్శించాలి


**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**



**చొప్పదండి ప్రభాతవార్త,** బూత్ స్థాయి అధికారులు కొత్త ఓటర్ల నమోదు సందర్భంలో క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. చొప్ప దండి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బూత్ లెవెల్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఓటర్లను నమోదు చేసినప్పుడు, లేని ఓటర్లను జాబితా తొలగించినప్పుడు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. ఫారం 6, 7, 8 పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరూ ఓటు హక్కు లేకుండా ఉండరాదని సూచించారు. క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ పూర్తి ఆధారాలతో ఎప్పటికప్పుడు ఓటర్ల నమోదు, తొలగింపు చేపట్టాలని తెలిపారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడంలో బిఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. కొత్తగా వచ్చిన నిబంధనలు, మార్పులు, సడలింపులపై ఎప్పటికప్పుడు అవగాహనతో ఉండాలని, ఏమైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లలో ఎవరైనా ఇంటర్ పూర్తి చేయని వారు ఉంటే ఓపెన్ స్కూల్లో తప్పకుండా చేరాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎంపీడీవో ఆర్.వేణుగోపాలరావు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,ఎం.పి.ఓ రాజగోపాల్ రెడ్డి, ఎలక్షన్ డి.టి మనోజ్ పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్య సేవలు

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ**



**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రజలకు అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్నామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు ఆరోగ్యం మహిళ కార్యక్రమాన్ని పరిశీలించి ఆసుపత్రిలో ఫార్మసీ ల్యాబులు గదులు క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ షుగర్ మాత్రమే ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి అందజేయాలని సూచించారు టీబీ ఉన్న వారిని గుర్తించి వారికి మందులు ఇంటికి పంపిణీ చేయాలని సూచించారు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు సహజ ప్రసవాలను మరింతగా పెంచాలని సిబ్బందిని కోరారు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఆయన ప్రశంసించారు ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రాజగోపాల్ రావు డాక్టర్ సన జీవేరియా డాక్టర్ సురేందర్ స్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి సయ్యద్ జాకీర్ హుస్సేన్ హేమలత రవీందర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ఈ నెల 10న ద్విచక్ర వాహనాల వేలం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,**

ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 10న వేలం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు భగత్ నగర్ లోని రూరల్ ఎక్సైజ్ కార్యాలయంలో ఈ వేలంపాట ఉంటుందన్నారు ఆసక్తిగలవారు ఈ నెల 10న ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు వాహనాలు కావలసినవారు వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు

# ప్రజలకు వైయస్సార్ చేసిన సేవలు మరువలేనివి

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -వేములవాడ లో వైయస్సార్ జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దివంగత మహా నేత ,మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివనీఅనాడు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలను అందించారనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ తిప్పాపూర్ లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతి వేడుకలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని వైఎస్ఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ నీ దేశ ప్రధానమంత్రి గా చేయాలనీ వైయస్సార్ సంకల్పించాడని అన్నారువైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన ప్రాంతంలో ఆనేక అభివృద్ధి పనులకు



శంకుస్థాపన చేశారనీవారు అందించిన సహకారం మరువలేనిదనీ,ఎందరో పేద కుటుంబాలకు అనెక పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారనీవైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరకాల కోరిక రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలనీ అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవాడ వార్త

## విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలి

ప్రభాతవార్త కొనరావుపేట:



విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలని మండల యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్ అన్నారు మంగళవారం మండలంలోని కస్తూరిబా ఆవాస విద్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విద్యార్థులకు బుక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు గురువులకు గౌరవాన్ని పెంచి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహంలో మెరుగైన విద్య అందించడానికి ప్రత్యేక పథ కాలను అందజేసిందని గత ప్రభుత్వంలో విద్యార్థులు కష్టాలు పడ్డారని నేడు విద్యార్థులకు మోలిక వసతులు కల్పించి పాఠశాలలను అభివృద్ధి చేసింది మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ఇందిరామండలఎన్ఎస్ యూ ఐ అధ్యక్షులు రాజూరి వెంకటేష్ సోషల్ మీడియా అధ్యక్షులు పాకాల వినయ్ యూత్ సభ్యులు వెంకటేష్ నవీన్ ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రభుత్వం కాదు...

## రైతు దగా చేసే ప్రభుత్వం

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య

కోనరావుపేట-ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని రైతులను దగా చేసే ప్రభుత్వమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని రుణమాఫీ ఇప్పటివరకు రాష్ట్రంలో 60 శాతం కూడా కాలేదని నీ గ్రామాలలో అర్హులకు కూడా అందలేదని ఆర్ గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమయ్యారని ఇప్పటివరకు మహిళలకు 2500 ఇవ్వలేదని వృద్ధులకు 4000 పెన్షన్ కళ్యాణ లక్షి ్మ కి తులం బంగారం పెడతానని అన్నా అని రాష్ట్ర మహిళా మై లకు హామీ ఇచ్చి నేడు విఫలమయ్యారని వెంటనే ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని సార్వత్రిక ఎన్నికల్లో రావాలని లేకుండా లేని పక్షంలో ప్రజలు మీ పార్టీని ఓడిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జీవన్ గౌడ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపి పరశురాములు మండల నాయకులు రాస రత్నాకర్ యాస రాజం చక్రాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా పండుగ వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల ప్రజలు ఘనంగా సీత్లా పండుగ వేడుకలు జరుపుకున్నారు.వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు సంవృద్ధిగా పండాలని, పశు సంపద, ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ రుద్రంగి మండలంలోని హర్యానాయక్ తండా, గువ్వలబండ తండా, బడి తండా, దాసర నాయక్ తండాలో గిరిజనుల ఆరాధ్య పండుగ అయిన సీత్లా భవాని పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆవుల మందను పూజించి అడవిలో వొదిలిపెట్టిన అనంతరం గ్రామంలోని గిరిజన మహిళలు, యువతులు నైవేద్యలను డప్పువాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయాల వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఏడాది వర్షాకాలం ప్రారంభం అయ్యే దశలో ఈ సీత్లా పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ పండుగ వల్ల వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పండుతాయని. పశు సంపద బాగుంటుందని గిరిజనుల నమ్మకమన్నారు.

## జన హృదయ నేత వైఎస్సార్ జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ



మోహన్ రెడ్డి ఆద్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, నాయకులు బైర గంగమల్లయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం గంగ నర్సయ్య, తర్రె మనోహర్, తర్రె లింగం, పల్లి గంగాదర్, గంధం మనోజ్, కట్కూరి దాసు, అక్కెనపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

చందుర్తి జులై 8 ప్రభాత వార్త:

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్,రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు,చందుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాడన్నారు, ముఖ్యంగా రైతుల కోసం ఉచిత విద్యుత్తు,ఏకకాలంలో వ్యవసాయ పంట రుణాలు మాఫీ, విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ ల ఏర్పాటు, ఇందిరమ్మ గృహాల నిర్మాణం తదితర పథకాలను తెలుగు ప్రజలకు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి సభ్యులు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్, నాయకులు భీమరాజు కనకరాజు, గొట్టే ప్రభాకర్, ఇందూరి మధు, పులి సత్యం, ధర్మపురి శ్రీనివాస్, బాణాల రవీందర్ రెడ్డి, ఎగోలపు శ్రీనివాస్, సంతపురి బాలు, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన తండాలో ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు

### -వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి


చందుర్తి,జులై 08: ప్రభాత వార్త:

వార్త గిరిజనుల ఆరాధ్య దైవమైన సీత్లా భవాని వేడుకలు చందుర్తి మండలంలోని దేవుని తండా,జలపతి తండాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.గిరిజనుల సాంప్రదాయం ఉట్టిపడేలా గిరిజన మహిళలు తమ వేషధారణతో నెత్తిన బోనాలతో,నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తండా పొలిమేరలు ఏర్పాటు చేసిన సీత్లా భవాని విగ్రహాల వద్దకు తరలి వెళ్లారు. ఇక్కడ అమ్మవారికి నైవేద్యం పెట్టి పూజించారు.తమ ఆచారం ప్రకారం పొలిమేరలో ప్రతి ఏటా పెద్ద పుశాల కార్తెలో కోళ్లు,మేకలను బలిచ్చి వాటిపై నుంచి పశువులను దాటిస్తారు. ఈ వేడుకల్లో పాటు మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ప్రతి సంవత్సరం సీతల భవాని వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు, గిరిజనులకు సీట్ల భవాని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంటి ఏసు దాసు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాణాల రవీందర్ రెడ్డి, నాయకులు సంతపురి బాలకృష్ణ,అజయ్ గిరిజన నాయకులు సోమలాల్, గణేష్ నాయక్, తిరుపతి నాయక్,రాంజీ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన విప్

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షుడు అతికం శ్రీనివాస్ గౌడ్ తండ్రి ఆగయ్య గౌడ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. అయన వెంట కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, నాయ కులు గొట్టే రుక్మిణి, బోయిని దేవరాజు, డాక్టర్ దేవదాస్ తదితరులు ఉన్నారు

## అప్రమత్తతపై మల్టీడిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశం



ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించిన అంశాలు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర ఇళ్లు గుర్తించి ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం,వరదల సమయంలో రాకపోకలకు ఆటంకం కలిగించే రోడ్లు, కాలువలు గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం,చెరువుల తూములను తనిఖీ చేయడం,పాఠశాలల వద్ద ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాల్లో పిల్లలు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవడం,వరదల వల్ల ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను ముందుగా గుర్తించి అప్రమత్తత చర్యలు తీసుకోవడం పై చర్చించారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో తిరుపతి, ఎంఈఓ రమేష్, ఏఈ(పిఆర్) జగదీశ్వర్, ఏఈ (ఇరిగేషన్) శివరాజ్ పాల్గొన్నారు

## బాధితులకు పోలీస్ న్యాయం చేస్తారనే భరోసా కల్పించాలి :

: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

ప్రోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటుఅనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్ ఉన్నారు.

## మంథని నుండి అరుణాచలానికి ఆర్టీసీ బస్సు



మంథని రూరల్ ప్రభాతవార్త

టిజి ఆర్టీసీ ఎండి ఆదేశాను మేరకు టూర్ ప్యాకేజీ లో భాగంగా ఆదివారం మంథని బస్టాండ్ నుండి అరుణాచలం గిరి ప్రదక్షి ణ యాత్రకు సూపర్ లగ్జరీ బస్సును డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని బస్ స్టేషన్ నుంచి బయలుదేరి , పెద్దపల్లి, కరీంనగర్ , హైదరాబాద్ మీదుగా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరము తిరిగి 9న బుధవారం రోజున రాత్రి వరకు అరుణాచలం చేరుకుంటుందని అన్నారు.తిరిగి ఈ నెల 10 గురువారం పౌర్ణమి అరుణాచల గిరి ప్రదక్షి ణ అనంతరము తిరిగి సాయంత్రం అరుణాచలంలో బయలుదేరి 11రోజున ఉదయం గద్వాల జోగులాంబ టెంపుల్ కు చేరుకొని అమ్మవారి దర్శన అనంతరం, గద్వాల నుండి బయలుదేరి, సాయంత్రం హైదరాబాదు , కరీంనగర్, పెద్దపల్లి మీదుగా మంథని కి చేరుకుంటుందన్నారు.ఇట్టి సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి మంథని నుండి పెద్దలకు రూ.5040.పిల్లలకు రూ.3790 మరియు పెద్దపల్లి నుండి పెద్దలకు ఛార్జి రూ.4940,పిల్లలకు ఛార్జి రూ.3720గా గా నిర్ణయించబడిందనీ ఆయన తెలిపారు.. ఇక ముందు కూడా ప్రతి నెల పౌర్ణమి కి ముందు మంథని డిపో నుండి అరుణాచలం కు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపినారు.ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరని కోరినారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్ మెకానికల్ డిప్యూటీ సూపరిండెంట్ ఇక్బాల్, దండ సదానందం, కేకే రెడ్డి,ఐలయ్య, గోపాల్,బస్టాండ్ ఎస్ఎం రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ పిల్లలకు మద్యం అమ్మకాలు



మంథని రూరల్ ప్రభాతవార్త

మైనర్లకు చిన్నపిల్లలకు మద్యం అమ్మడం చట్టరీత్యా నేరం కాగా మంథని పట్టణంలోని వైన్ షాప్ నిర్వాహకులు ధనార్జన ధ్యేయంగా వయసుతో సంబంధం లేకుండా మైనర్ లైన చిన్నపిల్లలయిన ఎవరైనా వస్తే డబ్బులు ఇస్తే మందు ఇస్తాము అనే పద్ధతిలో ధనార్జన ధ్యేయంగా మందు విక్రయం జరుపుతున్నారు. వివరాల్లోకి వెళ్లి వెళితే మంథని పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలోని ఓవైన్ షాపులో మైనర్ పిల్లలకు మద్యం విక్రయిస్తున్నారు. కనీసం వైన్ షాప్ నిర్వాహకులకు మైనర్లకు మందు ఇవ్వరాదు అనే అవగాహన కూడా లేకుండా పోయింది నిద్రమత్తులో ఎక్సైజ్ శాఖ పనితీరు ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా స్పందించి చిన్నారులకు మద్య విక్రయాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని మద్యం విక్రయాలు చేసిన వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మంథని వార్త

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సామూహిక లలిత పారాయణం



మంథని ప్రభాతవార్త

మంథని పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం లో ఆషాడ మాసం మంగళవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కి పూజలు నిర్వహించి అమ్మవారి ముందు లలితా పారాయణం గీత పారాయణం సహస్ర విష్ణు పారాయణం మంథని భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. సనాతన ధర్మ ప్రచార నిర్వాహకులు రాజమోళి గౌడ తో పాటు గౌడ సంఘం సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణం చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పండ్లు ప్రసాదము గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాల అందించారు.

## నిరవధిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



మంథని ప్రభాతవార్త

తమ డిమాండ్లను పరిష్కరించాలని మంథని డివిజన్ ఆర్టిజన్ కార్మికులు మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 14 నుండి టీవీ ఏసి జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించే నిరవధిక సమ్మె కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొంటారని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జేఏసీ కన్వీనర్ మట్ట రాజు, జేఏసీ కో చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ దండే దేవేందర్ , సిఐటియు యూనియన్ కంపెనీ ఓబి మెంబర్ గణేష్, సిఐటియు మంథని డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, రవీందర్, కంప్యూటర్ ఆపరేటర్ రవికుమార్, సునీల్, శివకుమార్, జయదేవ్, మధుకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జులపై విమర్శలు చేస్తే సహించేది లేదు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

దుగ్యాల ప్రదీప్ రావు అనుచరులమని చెప్పుకుంటున్న కొందరు నాయకులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదని బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించిన ఘనత దుగ్యాల ప్రదీప్ రావుదేనని అన్నారు. గత 40 సంవత్సరాల సంవత్సరాలుగా గుజ్జుల రామకృష్ణా రెడ్డి బిజెపి కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటూ పార్టీని బలపరుస్తున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చే నిధుల కోసం దుగ్యాల ప్రదీప్ రావు ఎమ్మెల్యేగా పోటీ చేశారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థినని చెప్పుకుంటూ పెద్దపల్లిలో కొంతమంది కౌన్సిలర్లు పూటకో పార్టీ మార్చే వాళ్ళు బిజెపి కార్యకర్తలు అని చెప్పుకుంటారని అన్నారు. మరోసారి గుజ్జుల రామకృష్ణా రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో శనిగరపు రమేష్, పల్లె సదానందం, లంక శంకర్, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్, పర్స సమ్మయ్య, జంగా చక్రధర్ రెడ్డి, గర్రెపల్లి నారాయణస్వామి, కొమ్ము తిరుపతి, జనార్దన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, మహేందర్, పృథ్వీ, చాతరాజు రమేష్, ఎండి.రహీం, రంజిత్ రెడ్డి తదితరులున్నారు.

# మండలంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**ఎండపల్లి ప్రభాతవార్త:**

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వెల్గటూర్ మండల సమాఖ్య లో ఏర్పాటుచేసిన ఉమ్మడి మండల సమావేశంలో వివో ఏ లు గ్రామ సంఘం అధ్యక్షురాలు హాజరు కావడం జరిగింది, రెండు మండలాల ప్రగతి గురించి చర్చించి వాటి యొక్క వివరాలు చెప్పడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళా లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి మహిళను కోటీశ్వరాలూని చేయడానికి ప్రభుత్వం గట్టి పట్టుదలతో మహిళా లు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం కోసం ఒక్క బస్సును మంజూరి చేయడం జరిగింది,అదేవిధంగా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకు లింకేజీ రుణాలు 20242025 సంవత్సరం లో 49.62 కోట్ల రూపాయలు ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని మహిళా సభ్యులకి ఇప్పించడం జరిగింది ఈ ఆర్థిక సం 20252026 లో 980 సంఘాలకు గాను 61 కోట్లు లక్ష ్యం గా పెట్టుకోగా ఏప్రిల్ 25 నుండి ఇప్పటి వరకు 9 కోట్ల రూపాయలు వెల్గటూర్ మండలం లో ని సభ్యులకు ఇప్పించడం జరిగింది,అమ్మ ఆదర్శ పాఠశాలలో గ్రామసంఘం అధ్యక్షురాలు చైర్మన్ గా ఉండి స్కూల్ మారమ్మతులు, కొత్త పిల్లల్ని చేర్పించడం, రెగ్యులర్ గా సమావేశాలకు హాజరు కావడం వంటి పలు పనులు చేపడుతున్నారు,20242025 ఆర్థిక సంవత్సరంలో పీఎం ఎఫ్ఎంఈ పథకం క్రింద 21 మంది సభ్యులకు గాను ఒక్క కోటి 97 లక్షల రూపాయలు 35శాతం సబ్సిడీతో అందజేయడం జరిగింది,మండలం లోని 43 స్కూల్ లకి సంబంధించి అన్ని స్కూల్ పిల్లలు కి స్కూల్ యూనిఫామ్ కుట్టించడం జరిగింది,మండలం లోని



మహిళా లకి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణం భీమా ద్వారా 10 చనిపోయిన మహిళలు తీసుకొన్న ఋణం మొత్తం రూపాయలు 983658/ రూపాయలు వారి వారి రుణం ఖాతాకీ జమ చేయడం జరిగింది,మహిళా సంఘాలకి సంబందించిన వడ్డీ లేని రుణాలు కూడా మంజూరు చేయడం జరిగింది ఇట్టి డబ్బులు తేదీ 12. 07.2025 నుండి వారి వారి సంఘల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందిపైన తెలిపిన ప్రగతి వెల్గటూర్ మరియు ఎండపల్లి మండలాలకి సంబందించిన ప్రగతినీ వివరించారు, ఇట్టి సంబరాలు కార్యక్రమానికి డి ఆర్ డి ఓ రఘువరన్ ముఖ్య అతిధిగా హాజరై ఆర్థికంగా అభివృద్ధి చెందిన మహిళలను గౌరవ డి ఆర్ డి ఓ సన్మానిచడం జరిగింది అదేవిధంగా మండల సమాఖ్య ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షులు రజిత,కార్యదర్శి మోనిక,కోశాధికారి మాధవి, ఏపీఎం చంద్రకళ సీసీలు మురళి, గంగారాం, తిరుపతి, సతీష్, ప్రేమలత , మండల వివో అధ్యక్షులు, వివో ఏలు పాల్గొన్నారు

## పూర్తయిన శాఖాపూర్, కొండాపూర్ అప్రోచ్ రహదారి నిర్మాణ పనులు

**-హర్షం వ్యక్తం చేస్తున్న రెండు గ్రామాల ప్రజలు**

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని కొండాపూర్ శాఖపూర్ గ్రామాల మధ్య వంతెనకు ఇరువైపులా ఉన్న అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు గత ఐదు సంవత్సరాల నుండి ఎవరు పట్టించుకోకపోవడంతో రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండేది ఈ రెండు గ్రామాల సమస్యను వెంటనే ప్రస్తుత సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ దృష్టికి తీసుకుపోగా ..ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది ,అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై గ్రామాలకు రాకపోకలు పునర్దించబడ్డాయి దీనికి గాను రెండు గ్రామాల ప్రజలు మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ కి అలాగే మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు,

## వైయస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

స్వర్గీయ వైయస్సార్ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్మెంట్ , వికలాంగుల పెన్షన్ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెలలో చిరకాలంగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రెవెల్ల సత్యనారాయణ,సరసాని రాజ్యలక్షి ్మ తిరుపతిరెడ్డి, ఈర్నాల రాజేశ్వరరావు,మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్, నాయకులు రాపల్లి గంగన్న, కొండ్ర గంగారెడ్డి, కాసారపు ప్రవీణ్, కట్ట లక్ష ్మణ్, నేరెళ్ల మహేష్, ఒర్సు విజయ్,జేరి పోతుల కొమురయ్య, చెవులమద్ది గంగాధర్, తదితరులు పాల్గొన్నారు



## కేజీ వీల్స్‌తో రోడ్డుపైకి ట్రాక్టర్లు వస్తే కేసులు నమోదు చేసి సీజ్ చేస్తాం

**ఎస్సై ఉమా సాగర్**

**ఎండపల్లి ప్రభాతవార్త:**



కేజీ వీల్స్ తో రోడ్డుపైకి ట్రాక్టర్లు వస్తే కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని,ఎస్సై ఉమా సాగర్,తెలిపారు,కోట్ల రూపాయల ప్రజాధనంతో వేసిన రోడ్లను కొందరి నిరక్ష ్య వైఖరితో కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డుపైకి రావడం వల్ల బీటీ రోడ్లు దెబ్బతిని,వర్షాలకి గుంతలుగా మారడంతో, ప్రజా రవాణాకి ఇబ్బందిగా మారడమే కాకుండా, ప్రమాదానికి గురవుతున్నాయి. రోడ్డు దెబ్బతినకుండా కేజీ వీల్స్ తో వచ్చేటప్పుడు వాటికి పట్టీలు అమర్చుకొని రోడ్డుపైకి రావాలని లేకపోతే ట్రాలీల ద్వారా ట్రాక్టర్లను ఒక చోట నుండి ఇంకో చోటికి తరలించాలని ,ఇక పై కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్ పై కి వస్తే కేసులు నమోదు చేయడమే కాకుండా , సీజ్ చేయడం జరుగుతుందనీ ఈ సందర్భంగా ఎస్సై ఉమా సాగర్ హెచ్చరించారు.

## మల్లాపూర్ సిర్పూర్‌లో శీత్లా భవాని వేడుకలు

**మల్లాపూర్ ప్రభాతవార్త:**



మల్లాపూర్ సిర్పూర్ వేంపల్లి గొర్రెపల్లి గ్రామాలలో మంగళ వారం రోజున బంజారాల ఆరాధ్య దైవం ఆషాఢ మాసంలో చేసే పండుగ శీత్లా భవాని .ఆషాఢ మాసం మంగళవారం రోజున చేసే పండుగ ఈ పండుగ చేయడం వల్ల దేవి అనుగ్రహిస్తే పశు సంపద అభివృదితో పాటు,చిన్న పెద్ద తేడా లేకుండా ఎలాంటి వ్యాధులు రావని బంజారాల నమ్మకం.గతంలో బంజారాల జీవన విధానం పశు సంపద,నిత్యం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి పశు సంపద అభివృద్ధి కోసం వెళ్ళేవారు.ఆ పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా శీత్లా భవాని దేవిని కొలిచేవారు.బంజారాల ఆడపడుచుల ఆట పాటలతో వారు తయారు చేసిన ఉల్లిగడ్డలు, గుడలు ,పప్పు ధాన్యాలు,జొన్నలు,బెల్లం నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తారు.తరువాత కుల పెద్ద మనుషులు జంతుబలిని ఇచ్చి అడవిలోనే వంట వర్పు చేసుకొని తింటారు.పెళ్లి కానీ అమ్మాయిలు ఉయ్యాలలతో ఆట, పాటలతో కేరింతలతో ఆడుతారు. రాష్ట్ర ప్రభుత్వం బంజారాలు ప్రతి ఏటా ఘనంగా చేసుకునే పండుగ శీత్లా భవాని వేడుకలు కావున ఒక రోజు సెలవు ఇవ్వాలని బంజారా జాతులు ప్రతి సంవత్సరం విజ్ఞప్తి చేస్తున్న పెడచెవిన పెడుతుంది.ఇప్పుడైనా సెలవు ఇవ్వాలని బంజారా జాతులు డిమాండ్ చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్,తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి. జి. యు.యస్,జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, హై కోర్టు అడ్వకేట్ నునావత్ దేవదాస్ నాయక్, ఇస్లావ తిరుపతి, శంకర్,నునావత్ గోవింద్ నాయక్, బదవత్ రాము నాయక్, తిరుపతి నాయక్,, పరమేష్ నాయక్ ,సబావత్ మల్లేష్,మాజీ జడ్పీటీసీ దేవ మల్లయ్య,మాజీ ఎంపీటీసీ ఏనుగు రాంరెడ్డి,టీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

**ధర్మపురి, ప్రభాతవార్త:**



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్ని ధర్మపురి పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరకాలంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్,చిలుముల లక్ష ్మణ్, సుముక్, చిట్టెన్నోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు పరిశీలకుల సందర్శన బృందం

**ధర్మారం ప్రభాతవార్త:**



స్థానిక ధర్మారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలికులు ఉడిత్యాల రమణారావు, సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మమేకమై, విద్య పట్ల ఆసక్తి పెంచు కోవాలని తద్వారా ఉన్నతమైన స్థితికి చేరుకోవచ్చని సూచించారు. ఇంటర్ బోర్డ్ డైరెక్టర్ కృష్ణ, ఆదిత్య ఐ.ఏ.ఎస్. విద్యార్థులలో గల ప్రతిభను వెలికి తీయడానికి వారిని రాబోయే ఐఐటి,జెఈఈ,నీట్,ఎప్‌పెట్,క్లాట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి ప్రసిద్ధ సంస్థలతో ఒప్పందం చేసుకొని ఈనెల 15వ తేదీ నుండి ఆన్లైన్ తరగతులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠ్యాంశాలు బోధించాలని అడ్మిషన్ల పెరుగుదలకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. అనంతరామకృష్ణ, అధ్యాపక బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకోవాలి

**– టియుడబ్ల్యూజేహెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా**

**వేములవాడ, ప్రభాతవార్త.**

గుండె పోటుతో మృతి చెందిన జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టియుడబ్ల్యూజేహెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేములవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళి అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. జర్నలిస్టు ప్రసాద్ అకాల మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటన్నారు. మృతుడు ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం, టివి9 యాజమాన్యం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూంను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ద్వారా తక్షణమే లక్ష రూపాయల సహాయం, మృతుడి భార్యకు పెన్షన్ సౌకర్యాలు కల్పించేందుకు కృసి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు రేగుల రాము, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీం, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**-ప్రైవేటు నుండి ప్రభుత్వ పాఠశాలల్లో 35 మంది చేరిక**
**-లింగాపూర్ స్కూల్ ను ఆదర్శంగా తీసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





మానకొండూర్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం నాణ్యమైన విద్య అందుతోందని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. మానకొండూరు మండలం లింగాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యా క్రమశిక్షణను అందిస్తున్నామని, వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాదే అంటూ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించడం వలన ప్రైవేట్ పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులను లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు చేర్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలను పలువురు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి పేరెంట్స్ కచ్చితంగా హాజరు కావాలన్నారు. అప్పుడే పిల్లల చదువు తీరును తెలుసుకోవచ్చని, ఉపాధ్యాయులతో మాట్లాడి మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. ఐదవ తరగతి లోపు విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ అవసరమని, ప్రభుత్వ పాఠశాలలో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో చేరడం గొప్ప విషయం అన్నారు.ఈ గ్రామంలో ఐదేళ్లు నిండిన అంగన్వాడి చిన్నారులు మొత్తం మంది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరడం, ఏడవ తరగతి పూర్తి చేసిన నూరు శాతం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరడం పట్ల కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసే వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానల్ ద్వారా తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా విధానాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. రెండవ తరగతి విద్యార్థినిని ఒడిలో కూర్చుండబెట్టుకొని న్యూస్ పేపర్ చదివించారు. పలువురు విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్న అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో తీసుకున్న చర్యల పట్ల అభినందించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్షి ్మ, ఎంఈఓ మధుసూదన చారి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ జియ్యంగార్, వెల్ది స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రా పెల్లి శ్రీనివాస్, అధికారులు

# అగ్రహారం అంజన్న భక్తులకు మెరుగైన సౌకర్యాల ఏర్పాటు

- ప్రభుత్వ ఆది శ్రీనివాస్
- అగ్రహారం అంజన్న ఆలయంలో రూ. 34.5 లక్షలతో
- అభివృద్ధి పనులకు శ్రీకారం
- రాజన్న, అంజన్న ఆలయాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు
-రూ.150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి
- పతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తాం
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ





వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయం వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి, దేవస్థానం అభివృద్దే లక్ష ్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మార్బుల్ ఫ్లోరింగ్ పనులు రూ.34.50 లక్షల సాండ్ ఫండ్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతరమంత్రుల సహకారంతో రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, దాదాపు 150 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఈ నెల మూడో వారంలో రూ.76 కోట్ల పనులకు టెండర్ కానున్నట్లు వివరించారు. అలాగే రోడ్డు విస్తరణ పనులు కూడా ఇటీవలే మొదలయ్యాయని తెలిపారు. వీ.టీ.డీ.ఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమగ్ర ప్రణాళిక తో పనులు వేగవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రానురాను పెరుగుతోందని దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు.భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. భక్తుల రద్దీతో వేములవాడలో చిరు వ్యాపారులు, వ్యాపారులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అగ్రహారం అంజన్న ఆలయంలో ఇటీవల ప్రాకారం, ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశామని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చొరవతోనే అంజన్న ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అభినందించారు. అంజన్న ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాల పేదల శుభ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆర్థికంగా కూడా వారికి ఇబ్బంది కలగదని తెలిపారు. నియోజకవర్గం జిల్లాలోని ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ కట్టేందుకు ఆలోచిస్తున్నామని తెలిపారు.ఎస్.డీ.ఎఫ్ నిధుల నుంచి ఒక్కో ఫంక్షన్ హాల్ కు రూ. 10 లక్షలు కేటాయిస్తామని మిగతా నిధులతో కలిపి వాటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. దేశ ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షి ంచారు. వేములవాడలో ఇటీవల వేద విద్యార్థులకు నాలుగు రోజులపాటు నాలుగు వేదాంశాల్లో పరీక్షలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పరీక్షలకు దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి 160 మంది వేద విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.గతంలో ఈ పరీక్షలు తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగాయని చెప్పారు. రాజన్న ఆలయ ఖ్యాతి దేశమంతా విస్తరిస్తోందని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం, అగ్రహారం అంజన్న ఆలయం అభివృద్ధికి అంతా కలిసి ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు అగ్రహారంలోని అంజన్న ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మార్బుల్ ఫ్లోరింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయంలో సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్. అధికారులు సుదర్శన్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాస్ తో పాటుప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

జనహృదయనేత

# వైఎస్సార్ పాలన ఒక స్వర్ణాయుగం

**◉జిల్లా ఇంచార్జి అద్దంకి దయాకర్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన ఒక స్వర్ణయుగమని, నాటి నుండి నేటి వరకు సబ్బండ వర్గాల ప్రజల హృదయాలలో చిరస్థాయిగా జనహృదయనేతగా స్థానం సంపాదించుకున్న రాజశేఖర్ రెడ్డి నాటి సంక్షేమ పథకాలు నేటికి ప్రజలకు కొనసాగుతున్నాయని ఎమ్మెల్సీ, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సిఎల్పి కార్యలయంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తిరుమల, తిరుపతి దేవస్థానం మాజీ సందానకర్త, మాజీ జిల్లా ఎస్సి సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్, ఇల్లందకుంట మాజీ చైర్మన్ దేశిని కోటి, జిల్లా నాయకులు జిల్లల తిరుపతి రెడ్డి వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం వైఎస్సాఆర్ ఆశయాలను కడదాక కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అక్రమ ఇసుక రవాణాను అడ్డు కట్ట వేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




అక్రమ ఇసుక రవాణాను అడ్డు కట్ట వేయాలనీ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.రెవిన్యూ సదస్సుల దరఖాస్తులను పెగవంతంగా పూర్తి చేసి పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ మంగళవారం రోజున కలెక్టరేట్ మీటింగ్ హాల్లో నిర్వహించిన గత భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను ఆగస్ట్ 15 లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తహసీల్దారులని ఆదేశించారు. ఆర్ ఎస్సార్ తేడా ఉన్న సర్వే నెంబర్ ల మీద క్షేత్ర స్థాయిలో, రికార్డు పరంగా విచారణ చేసి సరి చేయాలనీ , కోర్టు కేసుల్లో ఉన్న భూముల విషయం లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ భూసేకరణ విషయంలో తొందరగా అవార్డు చేయాలని , ఫారెస్ట్ రెవెన్యూ వివాదాలు జాయింట్ సర్వే చేసి పరిష్కారం చేయాలని , అక్రమ ఇసుక రవాణాకి అడ్డుకట్ట వేయాలని ఆదేశించిండు. అక్రమ ఇసుక రమణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారులు జిల్లా జిల్లా తహసీల్దార్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన సర్వేక్షణ టీం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు ఎలబాక గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలోని క్షేత్ర స్థాయి వాడలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలోని పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మెరుగు శ్రీధర్, ఏపివో ఆర్. సురేందర్, స్వచ్ఛ సర్వేక్షణ జిల్లా సమన్వయకర్త రమేష్, ఎంఐఎస్ వేణు, బృందం సభ్యులు రాణి, రజిత తో పాటు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వ పాలన

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని,నిరుపేదల గుండెల్లో వైఎస్సార్ చిరకాలం ఉండిపోతారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ మేరకుతంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి,పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిరిసిల్లలో ఆకలి చావులు ఆపడానికి అంత్యోదయ కార్డులను మంజూరు చేసి నిరుపేదల ఆకలి తీర్చిన మహానేత వైఎస్సార్ అంటూ పేర్కొన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో



శాశ్వతం గా నిలిచిపోయాయని వెల్లడించారు.పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించిన మహానేత వైఎస్సార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,లింగాల భూపతి,ఇట్టిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఆరెపల్లి బాలు,మక్క శేఖర్,బైరనేని రాము,ల,పొన్నం లక్ష్మణ్,మందాటి తిరుపతి యాదవ్,సత్యనారాయణ రెడ్డి,ఇటికల మహేందర్,బాలసాని శ్రీనివాస్,రెడ్డి పరుశురాం,శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## గ్రామపంచాయతీ కార్మికుల ఒక్క రోజు సమ్మె

వీర్నపల్లి ప్రభాత వార్త:



సగ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు బుధవారం ఒక్క రోజు దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్మికులందరూ సమ్మె నోటీస్ మండల ఎంపీడీఓ అబ్దుల్ వాజీద్ కు కార్మికులందరు పాల్గొని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది కావున బుధవారం రోజు గ్రామపంచాయతీ కార్మికులందరూ ఒక్కరోజు మాత్రమే పని చేయకుండా సమ్మెలో ఉంటారని అన్నారు

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ కోరారు. మంగళవారం గంభీరావుపేట మండలంలోని ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదులో భాగంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు సంబంధించి సంవత్సర కాలం నుండి పెండింగ్ లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్, జిపిఎఫ్, పార్ట్ ఫైనల్ లోన్లు, టిజిఎ ఎల్ ఐ సి ఋణాలు, ఉపాధ్యాయుల రిటైర్మెంట్స్ కు సంబంధించిన బెన్ఫిట్ ల తో పాటు పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో మొదట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను బదిలీ చేసి, తర్వాత ప్రమోషన్లు ఇవ్వాలని, పిఎస్ హెచ్ ప్రమోషన్లలో బెడ్ మరియు డేడ్ లలో కామన్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఇటీవల కుల గణన లో పాల్గొన్న ఉపాధ్యాయులకు హానరోనియం వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు కుమ్మరవేణి శ్రీనివాస్, ఎం దేవేంద్రం, డిటిఎఫ్ మండల కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, చీకట్ల రాజు, సభ్యులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి సినీ హీరో విరాళం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



..తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో బ్రహ్మం గారి గుడి నిర్మాణానికి సినీ హీరో సంపూర్ణేష్ బాబు సిద్దిపేటలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులకు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ గుడి నిర్మాణానికి విరాళం కావాలని అడగగానే 21000 రూపాయలు సహకారం అందించిన సినీ హీరో సంపూర్ణేష్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు తుపాకుల సత్తయ్య,కట్ట రవి కుమార్, తుపాకుల సత్యనారాయణ,దేవయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి హమీద్ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పలువురు కొనియాడారు. వైయస్ అనగానే ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చేది ఆరోగ్యశ్రీ, 108,104, సేవలను గుర్తు చేశారు. విద్యార్థులకు ఫీజురియంబర్స్ మెంట్, విద్యా వైద్యానికి పెద్దపీట వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైయస్ హాయంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, శంకర్, పాక్స్ డైరెక్టర్



మల్యాల రాజేశ్వర్, ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు సుశ్రుతుల్లా, బంగ్లా రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, మల్లయ్య యాదవ్, వేపాల వెంకటి, ప్రసాద్, లక్కం నాంపల్లి, బాబు, ఎగదండి మహేష్, టేకుమల్ల ప్రవీణ్, లక్ష్మణ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## .మద్యానికి బానిసై యువకుడు మృతి.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన గంగు శ్రీనివాస్ అనే యువకుడు మద్యానికి బానిసై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.వివరాల్లోకి వెళితే మృతుడు గత కొద్ది రోజులుగా మద్యానికి, చెడు వ్యసనాలకు అలవాటు పడి ఎలాంటి పని చేయకుండా తిరుగుతున్నాడని ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ వద్ద ఉరివేసుకొని చనిపోయాడని తండ్రి బక్కయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మహంకాళి అమ్మ బోనాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆషాడ పర్వదినం పురస్కరించుకొని మహంకాళి అమ్మ బోనాలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల ఊరేగింపులో శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుళ్లతో భారీగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో యాదవ సంఘానికి చెందిన పలువురు కులస్తులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు

పట్టణ సిఐ కృష్ణ సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఉంటాయని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో 27 మంది, బహిరంగ ప్రదేశాలలో 13 మందికి మంగళవారం కోర్టులో జరిమానా విధించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 27 మంది మందు బాబులు పట్టుబడగా కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందికి ఒక్కొక్కరికి 1000/ రూపాయలు, ముగ్గురిలో ఒక్కొక్కరికి 1500/ జరిమానా,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన 13మందిలో ఒక్కొక్కరికి 1000/ రూపాయలు జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించారని తెలిపారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు

## జీవో 282ను రద్దు చేయాలి

ఆత్మకూరు(ఎం), జూలై 8 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ.. రోజుకు 8 గంటల పని విధానాన్ని,10 గంటలకు పెంచడం సరికాదన్నారు. ఈ నిర్ణయంతో 139 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్నికి తూట్లు పొడిచారని ఆరోపించారు. కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెల గాటమాడుతున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ నెలకు రూ.5 వేల ఇవ్వాలని ప్రభుత్వ రంగ స్థలాలను పరిక్షి ంచాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిక్షి ంచాలని, ప్రభుత్వ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యేక పెట్టుబడులు ఉపయోగించుకోవాలని, స్కీం వర్కర్లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ట్రాన్స్పోర్ట్ రంగా కార్మికులైన లారీ, ఆటో, అమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, భారీగా పెంచిన ఇన్సూరెన్స్ చార్జీలను తగ్గించాలని పోలీస్, ఆర్టిఏ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారురాములు, కసరబోయిన సత్తయ్య, బొబ్బల లాల్ రెడ్డి, మజ్జిగ నరసయ్య, గుర్రం రాజమణి, అంబోజు రాములు, ఎండి నయీమ్, యాస నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.